JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
ప్రజల పక్షాన అక్ష
మేడ్చల్ - మల్కాజిగిరి I సోమవారం 26-01-2026
Medchal - Malkajgiri I Monday 26-01-2026
Follow:
సంపుటి : 02 I సంచిక : 240
పేజీలు : 8 I వెల : 5
Vol. 02 I Issue 240 I Pages : 8 I ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హ...తో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో... వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call m
jayabheripaper@gmail.co

# కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు
# అన్నీ స్కాంలే..



తెలంగాణ రాజకీయాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల కోసం అటు ఎన్నికల సంఘం.. ఇటు రాజకీయ పార్టీలు సిద్ధం అవుతున్నాయి. ఒకటి, రెండు రోజుల్లోనే షెడ్యూల్ విడుదల అయ్యే అవకాశం ఉంది. ఈ సమయంలోనే ఫోన్ ట్యాపింగ్, సింగరేణి గనుల వ్యవహారం వివాదాస్పదంగా మారుతోంది. మూడు ప్రధాన పార్టీల మధ్య డైలాగ్ వార్ నడుస్తోంది. ఈ సమయంలో సీఎం రేవంత్ కు బీఆర్ఎస్ ముఖ్య నేత హరీష్ అనూహ్య డిమాండ్ చేసారు.

- **సీఎం రేవంత్ కు హరీష్ అనూహ్య డిమాండ్**

జయభేరి, హైదరాబాద్ :

ముఖ్యమంత్రి రేవంత్ లక్ష్యంగా మాజీ మంత్రి హరీష్ కీలక వ్యాఖ్యలు చేసారు. సింగరేణి స్కాంలో రేవంత్‌రెడ్డినే లబ్ధిదారుడని ఆరోపించారు. స్కాంలు, కాంగ్రెస్ అరాచకాలతో సింగరేణి సంస్థపై భారం పెరిగిందని చెప్పారు. కాంగ్రెస్ పాలనలో స్కీంలు లేవు.. కానీ స్కాంలు పెరిగిపోయాయని ఆరోపించారు. జాబ్ క్యాలెండర్ కాదని.. రేవంత్‌రెడ్డి స్కాంల క్యాలెండర్‌ను తెచ్చారని హరీష్ వ్యాఖ్యానించారు. ఆంధ్రా నేతలతో రేవంత్‌రెడ్డి చేతులు కలిపి.. నదీ జలాల్లో తెలంగాణకు అన్యాయం చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌లో అత్యుత్తమ హోదా పొందటానికి అందరికంటే ఎక్కువ అర్హత ఉన్న నాయకుడు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కనేనని హరీశ్‌రావు చెప్పుకొచ్చారు. అంతటి అనుభవం ఉన్న భట్టి విక్రమార్క.. రేవంత్‌రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం పనిచేయటం బాధాకరమని పేర్కొన్నారు. సింగరేణి స్కాంపై సీబీఐ లేదా సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని హరీష్ డిమాండ్ చేశారు. కాగా, డిప్యూటీ సీఎం భట్టి లబ్ధిదారుడా లేదా అనేది విచారణలో తేలుతుందని తెలిపారు. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు గతంలో మంత్రులు రాజీనామా చేసేవారని ప్రస్తావించారు. సింగరేణి ఓబీ వర్క్‌స్‌కు సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం తెచ్చిందే కాంగ్రెస్ అని గుర్తుచేశారు. తనకు లేఖ రాస్తే.. ముఖ్యమంత్రితో మాట్లాడుతానని భట్టి అనటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. రేపో, మాపో తమకు మరో ప్రేమ లేఖ(సిట్ నోటీసు) వస్తుందని సెటైర్ వేసారు. సీఎం రేవంత్‌రెడ్డి బావమరిది బాగోతం బయటపడకుండా..

...మిగతాది 2 లో



## అనంత ప్రజల కృషిని అభినందించిన మోదీ

జయభేరి, న్యూఢిల్లీ:

అనంతపురం జిల్లాలో జలసంరక్షణపై ప్రధాని మోదీ ప్రశంసలు కురిపించారు. అనంతపురంలో జలసంరక్షణతో పచ్చదనం పెరిగిందన్నారు. ప్రజల భాగస్వామ్యంతో జలాశయాలను శుద్ధిచేశారని చెప్పారు. 10 జలాశయాలను పునరుద్ధరించారని, ఏడు వేలకుపైగా మొక్కలను నాటారని ప్రధాని అభినందించారు. జలసంరక్షణకు కృషి చేయడాన్ని ప్రజలు కర్తవ్యంగా భావించారని మోదీ దేశ ప్రజలకు వివరించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అదివారం (జనవరి 25) 2026 తొలి "మన్ కీ బాత్"లో జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. ఇది 2026 తొలి "మన్ కీ బాత్" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అనంతపురం తీవ్ర కరువుతో సతమతమవుతోందని, దాని నేల ఎర్రగా, ఇసుకతో నిండి ఉంది, ఫలితంగా నీటి కొరత ఏర్పడిందని ప్రధాని మోదీ అన్నారు. ఈ సమస్యను పరిష్కరించడానికి, స్థానికులు నీటి వనరులను

...మిగతాది 2 లో




2 లో

## మహిళలదే ఈ శకం

- **త్వరలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా భారత్ – రాష్ట్రపతి ముర్ము**

జయభేరి, న్యూఢిల్లీ:

భారత 77వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము జాతిని ఉద్దేశించి ప్రసంగించారు. దేశ ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలుపుతూ, గత ఏడాది కాలంలో భారత్ సాధించిన అద్భుత విజయాలను ఆమె కొనియాడారు. ముఖ్యంగా దేశ ప్రగతిలో మహిళల పాత్రను, ఆర్థిక వృద్ధిని ఆమె తన ప్రసంగంలో ప్రముఖంగా ప్రస్తావించారు. జనవరి 26, 1950న మన రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గుర్తుచేసుకుంటూ, భారతదేశం బానిసత్వం నుండి విముక్తి పొంది ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య గణతంత్రంగా ఆవిర్భవించిందని రాష్ట్రపతి అన్నారు. రాజ్యాంగంలోని న్యాయం, స్వేచ్ఛ, సమానత్వం, సోదరభావం అనే ఆదర్శాలే మన దేశ పునాదులని ఆమె తెలిపారు.



## శుభాంశు శుక్లాకు అశోక్ చక్ర కేంద్రం నుంచి ప్రకటన

జయభేరి, న్యూఢిల్లీ:

అంతర్జాతీయ అంతరిక్ష పరిశోధన కేంద్రంలోకి వెళ్లిన తొలి భారతీయ వ్యోమగామిగా పేరొందిన శుభాంశు శుక్లాకు మరో కీలక అవార్డు లభించింది. భారత సైనిక పురుస్కారం అయిన అశోక్ చక్ర అవార్డు ఆయనకు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. రిపబ్లిక్ డే సందర్భంగా కేంద్ర ప్రభుత్వం ఆదివారం పద్మ అవార్డులను ప్రకటించిన విషయం తెలిసిందే. పద్మభూషణ్, పద్మ విభూషణ్, పద్మ శ్రీ అవార్డులను ప్రకటించింది. ఈ సందర్భంగా అశోక్ చక్ర అవార్డుపై కూడా క్లారిటీ వచ్చింది. గత ఏడాది ఐఎస్ఎస్‌లోకి వెళ్లి వచ్చిన శుభాంశు

...మిగతాది 2 లో

## వాదన వినిపించండి

- **నిధులు తీసుకురండి.. టీడీపీ ఎంపీలతో చంద్రబాబు కీలక భేటీ..**
- **అమరావతి చట్టబద్ధతపై ప్రస్తావిస్తామన్న టీడీపీ ఎంపీలు**
- **రాయలసీమలకు జగన్ చేసిందేమీ లేదన్న టీడీపీ ఎంపీలు**



2 లో

జయభేరి, విజయవాడ, జనవరి 25 :

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై టీడీపీ అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు.. పార్టీ ఎంపీలకు దిశానిర్దేశం చేశారు. రాష్ట్రానికి అత్యధికంగా కేంద్ర నిధులు సాధించడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి సంబంధించిన కీలక ప్రాజెక్టులు, అభివృద్ధి అంశాలను పార్లమెంట్‌లో బలంగా ప్రస్తావించాలని చంద్రబాబు సూచించారు. అమరావతి మౌలిక సదుపాయాల అభివృద్ధికి రెండో విడత నిధులు, పోలవరం ప్రాజెక్టును 2027 నాటికి పూర్తి చేసేందుకు కేంద్ర సహకారం,

...మిగతాది 2 లో



## టీపీసీసీ చీఫ్ మహేశ్ గౌడ్‌కు కవిత ఓపెన్ ఆఫర్

- **మహేష్ గౌడ్ జాగృతి లో చేరాలని.. మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్**
- **హరీష్ రావు లక్ష్యంగా కవిత కీలక వ్యాఖ్యలు**
- **హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమని**
- **హరీష్ రావు బాధ అంతా కమీషన్ల కోసమే**

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. మున్సిపల్ ఎన్నికల వేళ కొత్త లెక్కలు తెర మీదకు వస్తున్నాయి. మున్సిపల్ ఎన్నికలు ప్రధాన పార్టీలకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇదే సమయంలో కవిత నాయకత్వంలో జాగృతి సైతం ఎన్నికల బరిలో దిగేలా నిర్ణయం తీసుకుంది. పార్టీ గుర్తు ఖరారు చేసింది. కాగా, ఇప్పుడు టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ కు


...మిగతాది 2 లో



## 14 బంతుల్లోనే హాఫ్ సెంచరీ

- **చరిత్ర సృష్టించిన అభిషేక్ శర్మ**

టీ20 అంతర్జాతీయ క్రికెట్‌లో ఒక భారతీయ బ్యాటర్ సాధించిన రెండో వేగవంతమైన హాఫ్ సెంచరీగా ఇది రికార్డుల్లోకెక్కింది. యువరాజ్ సింగ్ రికార్డు.. ఈ జాబితాలో టీమ్ ఇండియా మాజీ దిగ్గజం యువరాజ్ సింగ్ అగ్రస్థానంలో ఉన్నాడు. 2007 టీ20 ప్రపంచ కప్‌లో ఇంగ్లాండ్‌పై యువీ కేవలం 12 బంతుల్లోనే అర్ధ సెంచరీ సాధించాడు. ఆ మ్యాచ్‌లోనే స్టువర్ట్ బ్రాడ్ వేసిన ఓవర్‌లో యువీ వరుసగా ఆరు సిక్సర్లు బాదిన విషయం తెలిసిందే. ఇప్పుడు అభిషేక్ శర్మ 14 బంతుల్లోనే ఈ మైలురాయిని అందుకోవడంతో, యువరాజ్ తర్వాత అత్యంత వేగంగా ఫిఫ్టీ సాధించిన రెండో భారత ఆటగాడిగా నిలిచాడు.




## తెలంగాణలో వారందరికీ శుభవార్త

- **11 లక్షల మందికి సూపర్ ఛాన్స్.. ప్రభుత్వం నుంచి సాయం**

జయభేరి, హైదరాబాద్ :

తెలంగాణ ప్రభుత్వం సంచలన నిర్ణయం తీసుకుంది. అత్యంత వెనుకబడిన కూలాలు(ఎంబీసీ) జాబితాలో మరో 14 కులాలను కలపనుంది. ప్రస్తుతం మోస్ట్ బ్యాక్‌వర్డ్ క్లాసెస్ లిస్టులో 36 కూలాలు ఉన్నాయి. వీటిల్లో మరో 14 కులాలను కలపనున్నారు. దీంతో ఎంబీసీ లిస్టులో కులాల సంఖ్య 50కి చేరుకుంది. ఈ మేరకు ఇటీవల కేంద్రానికి బీసీ కమిషన్ లేఖ రాయగా.. త్వరలోనే కేంద్రం దీనిని నోటిఫై చేయనుంది. ఆ తర్వాత డీ నోటిఫైడ్ ట్రైబల్ పేరుతో ఎంబీసీలకు కేంద్రం సర్టిఫికెట్లు జారీ చేయనుంది.

...మిగతాది 2 లో



8 లో

## పద్మ అవార్డులు ప్రకటించిన కేంద్రం

- **11 మంది తెలుగు వారికి పద్మశ్రీ**

జయభేరి, న్యూఢిల్లీ, జనవరి 25:

కేంద్ర ప్రభుత్వం ఆదివారం నాడు పద్మ అవార్డులను ప్రకటించింది. ఈసారి ఐదుగురికి పద్మ విభూషణ్, 13మందికి పద్మ భూషణ్, 113 మందికి పద్మశ్రీ అవార్డులు బహుకరించనుంది. పద్మశ్రీ వచ్చిన వారిలో 11 మంది తెలుగు వారు ఉన్నారు.

మొదటిపేజీ తరువాయి

## అన్ని స్కాంలే..

భట్టి రక్షిస్తున్నారని హరీశ్‌రావు ఆరోపించారు. కాంగ్రెస్ నేతల స్వార్థం కోసం వారికి అనుకూలంగా సింగరేణి విధనాలను మార్చారని ఆక్షేపించారు. 2018లోనే సైట్ విజిట్ సర్టిఫికెట్ ఉందని భట్టి తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. భారతదేశంలో ఓబీ వర్క్స్ సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానమే లేదని స్పష్టం చేశారు. 2018 నుంచి 2024 వరకు అనేక ఓబీ వర్క్‌స్‌కు టెండర్లు జరిగాయని... వాటికి సైట్ విజిట్ సర్టిఫికెట్ విధానం లేదని ప్రస్తావించారు. సైట్ విజిట్ సర్టిఫికెట్ కోసం కాంట్రాక్టర్లతో ఏర్పాటు చేసిన మీటింగ్ మినిట్స్ ఆఫ్ ద బుక్‌ను బయట పెట్టాలని హరీష్ డిమాండ్ చేసారు.

## కవిత ఓపెన్ ఆఫర్

కవిత ఇచ్చిన ఓపెన్ ఆఫర్ రాజకీయంగా సంచలనంగా మారుతోంది. జాగృతి సంస్థ రాజకీయంగా ఎంట్రీ ఇస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి సిద్ధమవుతోంది. ఈ సమయంలో కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. కాంగ్రెస్ లో చేరనుందనే ప్రచారం పైన తీవ్రం గా స్పందించారు. తాను కాంగ్రెస్ లో ఎందుకు చేరుతానని ప్రశ్నించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయే పార్టీ అని విమర్శించారు. రానున్న ఎన్నికల్లో జాగృతి గెలువబోతుందని ఆమె ధీమా వ్యక్తం చేశారు. తనను బద్నాం చేసే పనిలో మహేశ్ గౌడ్ ఉన్నారని ఆరోపించారు. మహేష్ గౌడ్ తన మానసిక పరిస్థితి చెక్ చేసుకోవాలని హితవు పలికారు. బలమైన రాజకీయ పార్టీగా జాగృతిని మార్చే ప్రయత్నం చేస్తున్నానని కవిత పేర్కొన్నారు. మహేష్ గౌడ్ జాగృతి లో చేరాలని.. మంచి పోస్టు ఇస్తానని బంపరాఫర్ ఇచ్చారు. మరోసారి హరీష్ రావు లక్ష్యంగా కవిత కీలక వ్యాఖ్యలు చేసారు. సృజన్ రెడ్డికి కాంట్రాక్టర్లు ఇప్పించింది ఆయన పెద్ద తిమింగలంగా మారటానికి హరీశ్‌రావునే కారణమని చెప్పారు. అదే సమయంలో సృజన్ రెడ్డి.. రేవంత్‌రెడ్డి బావమరిది అని హరీశ్‌రావుకు అప్పుడు తెలియదా అంటూ ప్రశ్నించారు. హరీశ్‌రావు తవ్విన గుంతలో మాజీ మంత్రి కేటీఆర్ పడటం బాధాకరమని వ్యాఖ్యానించారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు లేఖ రాయనని హరీశ్‌రావు అనటం దళిత ఉప ముఖ్యమంత్రిని అవమానించటమేనని చెప్పుకొచ్చారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డికి మాత్రమే లేఖ రాస్తానని హరీశ్‌రావు అంటున్నారని... రాష్ట్ర ప్రభుత్వం అడగకుండా రాష్ట్రానికి సీబీఐ ఎలా వస్తుందని ప్రశ్నించారు. 2014 నుంచి జరిగిన సింగరేణి టెండర్లపై విచారణ జరపాలని ఆయన అంటున్నారని.. అంటే కేసీఆర్ పాలనపై కూడా హరీశ్‌రావు విచారణ కోరుతున్నట్లే కదా అంటూ కవిత ప్రశ్నల వర్షం కురిపించారు. హరీష్ రావు బాధ అంతా కమీషన్ల కోసమే అని కవిత ఆరోపించారు.

## తెలంగాణలో వారందరికీ శుభవార్త

ఫకీర్, గుడ్డి ఏలుగు, సిక్లింగర్, సిద్దుల, దాసరి, జంగం, చుండువాళ్లు, బుక్క అయ్యావారాస్, రాజానాల, వాల్మీకి బోయ, పంబాల, తల్యారీ, యాట, కునపులి.

**కులాల నుంచి ప్రాపోజర్స్**

తమను కూడా అత్యంత వెనుకబడిన కులాల జాబితాలో చేర్చాలని ఆయా కులాల నుంచి రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్లు వచ్చాయి. ఈ డిమాండ్లను పరిశీలించిన రేవంత్ సర్కార్.. కొత్తగా 14 కులాలను మోస్ట్ బ్యాక్ వర్డ్ క్లాసెస్(ఎంబీసీ) జాబితాలో చేర్చాలని కేంద్రానికి లేఖ రాసింది. తెలంగాణలో మొత్తం 11 లక్షల మంది ఎంబీసీలు ఉన్నట్లు గతంలో రాష్ట్రం చేపట్టిన కులగణన సర్వేలో వెల్లడైంది. ఈ జాబితాలో సగం మందికిపైగా జనం వడ్డెర, బోయ వాళ్లే ఉన్నారు. దీంతో మిగతావారికి కూడా ప్రభుత్వ ప్రయోజనాల అందాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నారు. అత్యంత వెనుకబడిన కులాల జాబితా పంపాలని ఇటీవల కేంద్ర ప్రభుత్వ సామాజిక మంత్రిత్వశాఖ రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ రాసింది. దీంతో ఈ జాబితాలో మరిన్ని కులాలను చేర్చాలని కేంద్రానికి తెలంగాణ ప్రభుత్వం లేఖ రాసింది.

**ప్రత్యేక పథకాలు**

అత్యంత వెనుకబడిన కులాల లిస్ట్ లో ఉన్నవారి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేస్తున్నాయి. కేంద్రం స్కీమ్ ఫర్ ఎకనామిక్ ఎంపవర్‌మెంట్ ఆఫ్ డీఎన్టీస్ అనే పథకం కింద లబ్ధి చేకూర్చుతోంది. వీరికి ఆరోగ్యం, హౌసింగ్, విద్యలో ఆర్థిక సాయం అందిస్తోంది. దీంతో సొంత ఇంటిని నిర్మించుకోవాలనుకునేవారికి ఆర్థిక సాయం, విద్యార్థులకు ఉచిత కోచింగ్, స్వయం ఉపాధి పొందాలనుకునేవారికి తక్కువ వడ్డీకే బ్యాంకు రుణాలు, కుటుంబసభ్యులకు మెరుగైన వైద్య సదుపాయం లాంటి బెనిఫిట్స్ పొందనున్నారు. దీని వల్ల రాష్ట్రంలోని 11 లక్షల మందికి ప్రయోజనం జరగనుంది. ఇప్పటివరకు వీళ్లు పేదరికంలో మగ్గుతున్నా ఎంబీసీ జాబితాలో లేకపోవడంతో కేంద్ర ప్రభుత్వ ప్రయోజనాలు పొందలేకపోతున్నారు. ఇక సంచార జీవనం గడిపేవారికి శాశ్వత చిరునామా లేకపోవడం వల్ల పథకాలు పొందలేకపోతున్నారు. ఇప్పుడు రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయంతో ఈ సంచార జాతులకు లబ్ధి కలగనుంది.

## వాదన వినిపించండి

విశాఖ రైల్వే జోన్‌కు నిధులు, వెనుకబడిన జిల్లాల అభివృద్ధి, జాతీయ రహదారుల వంటి అంశాలపై దృష్టి సారించాలని ఆదేశించారు.

అమరావతి చట్టబద్ధతపై ప్రస్తావిస్తామన్న టీడీపీ ఎంపీలు

అమరావతికి చట్టబద్ధతపై పార్లమెంట్‌లో ప్రస్తావిస్తామన్నారు ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు. అమరావతిపై కన్ఫ్యూజన్ ఉండకూడదన్నదే తమ విధానమన్నారు. అమరావతిలో పెట్టుబడులు పెరగడానికి, నిర్మాణాల వేగం పుంజుకోవడానికి ఇది ఎంతో కీలకమన్నారు.

ఇక పోలవరం ద్వారా రాయలసీమకు నీరు ఇవ్వాలంటే.. నల్లమలసాగర్‌ను చేపట్టాల్సి ఉందన్నారు లావు శ్రీకృష్ణదేవరాయలు. ఈ ప్రాజెక్ట్‌కు కావాల్సిన నిధులపై సమావేశాల్లో మాట్లాడతామన్నారు.

వీటితో పాటు పార్టీ అధినేత చంద్రబాబు సూచించిన అనేక అంశాలను పార్లమెంట్ లో ప్రస్తావిస్తామన్నారు టీడీపీ ఎంపీలు. రాయలసీమకు జగన్ చేసిందేమీ లేదని విమర్శించారు.

## శుభాంశు శుక్లాకు అశోక్ చక్ర

శుక్లాకు అశోక్ చక్ర ప్రకటించింది. జనవరి 26వ తేదీన రిపబ్లిక్ డే సందర్భంగా ఢిల్లీలో పరేడ్ జరగనుంది. ఈ పరేడ్ సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా శుభాంశు శుక్లా అశోక్ చక్ర అవార్డును అందుకోనున్నారు. సాధారణంగా ఉగ్రవాద వ్యతిరేక పోరాటాలతో పాటు ఆర్మీలో సాహసోపేతమైన సాహసాలు చూపించినవారికి అశోక్ చక్ర అవార్డులను అందిస్తూ ఉంటారు. కానీ అంతరిక్ష పరిశోధన కేంద్రంలో అడుగుపెట్టి తన ధైర్య సాహసాలు చూపించినందుకు శుభాంశు శుక్లాకు ఈ అవార్డు ప్రకటించారు. గత ఏడాది జూన్‌లో ఆక్సియమ్4 మిషన్ ద్వారా ఐఎస్ఎస్‌లో శుభాంశు శుక్లా అడుగుపెట్టారు. అందులో అడుగుపెట్టిన తొలి భారతీయుడిగా చరిత్ర సృష్టించాడు. దాదాపు 18 రోజుల పాటు అక్కడే గడిపి కీలక ప్రయోగాలు చేశారు. ఐఎస్ఎస్‌లో కష్టతరమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొని తన తెగువను చూపించినందుకు శుభాంశు శుక్లాకు అశోక్ చక్ర అవార్డును కేంద్రం ప్రకటించింది. ఈ సందర్భంగా ఆయనకు పలువురు రాజకీయ, సినీ, వ్యాపార ప్రముఖులు అభినందనలు తెలుపుతున్నారు. ఆయన ధైర్యసాహసాలను కొనియాడుతున్నారు. ఆక్సియమ్4 మిషన్ పైలట్‌గా పనిచేయడమే కాకుండా కష్టతరమైన డాకింగ్ ప్రక్రియను కూడా నిర్వహించాడు. ఇక 2025 జూన్‌లో ఇస్రో కోసం పలు పరిశోధనల చేశారు. ఆయన చేసిన ప్రయోగాలు ఇస్రో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గగన్ యాన్ ప్రాజెక్టుగా కీలకంగా పనిచేస్తామని అంటున్నారు.

# పెట్టుబడి లేకుండానే లక్షలు సంపాదించండి..



**సరిగ్గా ఏడాదికింద ఉత్తర ప్రదేశ్ లోని ప్రయాగరాజ్‌లో మహా కుంభమేళా జరిగింది... ఈ సమయంలో అనేక ఆసక్తికర బిజినెస్ ల గురించి బైటపడింది. కోట్లాది మంది హాజరైన ఈ కుంభమేళాను కేవలం ఆధ్యాత్మిక మార్గంగానే కాదు కొందరు ఆదాయ మార్గంగా చూశారు... చివరకు పళ్లు తోముకునేందుకు వేపపుల్లకు అమ్మి లక్షలు సంపాదించివారు ఉన్నారు. కాస్త తెలివిగా తమ ఆలోచనే పెట్టుబడిగా బిజినెస్ చేసి రూపాయి ఖర్చులేకుండా డబ్బులు సంపాదించారు. అయితే ప్రస్తుతం తెలంగాణ ప్రజలకు టైమ్ వచ్చింది. మరికొద్దిరోజుల్లో ప్రపంచంలోనే అతిపెద్ద గిరిజన ఉత్సవాల్లో ఒకటైన మేడారం జాతర ప్రారంభంకానుంది. వనదేవతలు సమ్మక్క సారలమ్మను దర్శించుకునేందుకు తెలుగు ప్రజలే కాదు వివిధ రాష్ట్రాల నుండి జనాలు తండోపతండాలుగా తరలిరానున్నాయి... నాలుగు రోజుల్లో దాదాపు కోటి మందికి పైగా వస్తారని అంచనా వేస్తున్నారు. కాబట్టి ఈ జాతరలో కాస్త తెలివిగా వ్యాపారం చేయడంద్వారా భారీ డబ్బులు సంపాదించవచ్చు.**

### 1. చెట్లను అద్దెకు ఇవ్వడం...

ఇప్పటికే మేడారంకు భక్తుల రద్దీ పెరిగింది... దీంతో సమ్మక్క సారలమ్మ గద్దెల సమీపంలో రద్దీ నెలకొంది. సాధారణంగా గ్రామస్థులంతా కలిసి... లేదంటే కాలనీవాసులు, కుటుంబసభ్యులు, దగ్గరి బంధువులంతా కలిసివచ్చి యాటలకు కోసి వంటావార్పు చేసుకుంటారు... ఇందుకోసం సరైన స్థలం కావాల్సి ఉంటుంది. కాబట్టి కొందరు స్థానికులు ఇప్పటికే కొన్ని చెట్లవద్ద ముళ్లపొదలు తొలగించి పరిశుభ్రంగా మార్చారు... వీటిని అద్దెకు ఇచ్చి ఆదాయాన్ని పొందుతున్నారు.

మేడారంలో ఒక్కో చెట్టు అద్దె రూ.1000, 2000 వరకు ఉందనే ప్రచారం జరుగుతోంది. అంత కాకపోయినా రోజుకు రూ.500 చార్జ్ చేసినా సరిపోతుంది. ఇలా ఓ పది పదిహేను చెట్లను సెట్ చేసుకుంటే ప్రతిరోజు ఐదారువేల ఆదాయం వస్తుంది. హాయిగా ప్రకృతి ఒడిలో సేదతీరుతూ సన్నిహితులతో సరదాగా గడపాలపాలని అనుకునేవారు ఇలాంటి చెట్లను ఆశ్రయిస్తున్నారు. ఈ వ్యాపారంలో రూపాయి పెట్టుబడి అవసరం లేదు... పైగా భక్తులకు సౌకర్యాలు కల్పించినట్లు ఉంటుంది... ఆదాయం పొందినట్లు ఉంటుంది.


### 2. గైడ్ గా వ్యవహరించడం...

మేడారం జాతర వందలు, వేల ఎకరాల్లో జరుగుతుంది... అంతా అటవీ ప్రాంతమే కాబట్టి సరైన సౌకర్యాలు ఉండవు. దీంతో అమ్మవారి దర్శనంకోసం ఇతర ప్రాంతాలనుండి వచ్చేవారు ఇబ్బందులు పడతారు. ఇలాంటివారికి మేడారంలో ఏది ఎక్కడ దొరుకుతుందో తెలియజేసే దగ్గరినుండి జంపన్నవాగులో పుణ్యస్నానం, అమ్మవార్ల దర్శనం చేయించేవరకు గైడ్ గా వ్యవహరించవచ్చు. ఇందుకుగాను రూ.500 నుండి రూ.1000 వరకు చార్జ్ చేసినా మంచి ఆదాయం వస్తుంది.


ఇలా మేడారంలో గైడ్ గా వ్యవహరించడం కూడా పెట్టుబడిలేకుండానే ఆదాయాన్ని పొందే మార్గం. కానీ ఈ పని చేయాలంటే ముందుగానే ఈ ప్రాంతంపై పూర్తి అవగాహన ఉండాలి... అంటే స్థానికులకు ఇది మంచి ఆదాయ మార్గం. నాలుగు రోజులపాటు జరిగే జాతరలో ఓ 100200 కుటుంబాలకు గైడ్ గా వ్యవహరించినా మంచి ఆదాయమే వస్తుంది.

### 3. బైక్ ట్యాక్సీ

మేడారం జాతరలో రద్దీ దృష్ట్యా పదుల కిలోమీటర్ల దూరంలనే బస్సులు, ప్రైవేట్ వాహనాలను నిలిపివేస్తారు... ఈ పార్కింగ్ స్థలాల నుండి చాలాదూరం నడవాల్సి ఉంటుంది. ఇలాంటి సమయంలో భక్తులు చాలా ఇబ్బంది పడతారు... ముఖ్యంగా ముసలివారికి, చిన్నపిల్లలతో వచ్చినవారికి నడవడం చాలా సమస్య. కాబట్టి అలాంటివారిని బైక్ లపై గద్దెల సమీపంవరకు చేర్చడం ద్వారా ఆదాయం పొందవచ్చు. ఇప్పటికే మేడారంలో బైక్ ట్యాక్సీలు అందుబాటులో ఉన్నాయి.. స్థానిక యువత ఈవిధంగా ఆదాయం పొందుతున్నారు.











### 4. వేడినీటి వ్యాపారం

అసలే చలికాలం... అదీ అడవిలో మరింత ఎక్కువ చలి. ఈ చలిలో స్నానం చేయడమే కష్టం... అలాంటిది వాగులో స్నానం మరీ కష్టం. అలాగని స్నానం చేయకుండా అమ్మవార్లను దర్శించుకోలేరు. ఇలాంటివారి కోసమే మేడారంలో వేడినీటి వ్యాపారం జోరుగా సాగుతోంది. జంపన్న వాగులోని నీటిని వేడిచేసి స్నానానికి ఇస్తున్నారు కొందరు స్థానికులు... ఇందుకుగాను బకెట్ కు రూ.50 నుండి రూ.100 చార్జ్ చేస్తున్నారు. తద్వారా భక్తులకు జంపన్న వాగులో స్నానం చేసినట్లు ఉంటుంది... స్థానికులకు సంపాదించినట్లు ఉంటుంది.

ఇలా వేడినీటి వ్యాపారం ద్వారా స్థానికులు బాగానే సంపాదిస్తున్నారు. ఇప్పుడే ఇలా ఉంటే అసలైన జాతర ప్రారంభమయ్యాక భక్తుల రద్దీ పెరుగుతుంది... ఆదాయం కూడా పెరుగుతుంది. ఈ వేడినీళ్ళ వ్యాపారానికి కూడా పెట్టుబడి ఏం అవసరం లేదు... అడవిలోనే దొరికే కట్టెలు, వాగులోని నీటిని వేడిచేసి ఇవ్వడమే.

### 5. వేపపుల్లల అమ్మకం

ప్రయాగరాజ్ మాదిరిగానే మేడారంలో కూడా వేపపుల్లల అమ్మకం వర్కౌట్ కావచ్చు. అయితే ఈ జాతర అడవిలోనే జరుగుతుంది కాబట్టి ఆ స్థాయిలో డిమాండ్ ఉండకపోవచ్చు. కానీ ఐదు, పది రూపాయలకే వీటిని అమ్మడం ద్వారా భక్తులను ఆకర్షించవచ్చు. చెట్టు కోసం ఏం వెతక్కోవడం... చిల్లర డబ్బులతోనే కొనుక్కోవచ్చే కదా భావించేవారు ఉంటారు. ఈ వేపపుల్లలు ఫ్రీగానే లభిస్తాయి కాబట్టి ఎంత తక్కువకు వీలైతే అంత తక్కువకు అమ్మాలి. తద్వారా మంచి ఆదాయాన్ని పొందవచ్చు.

---

## అనంత ప్రజల కృషిని అభినందించిన మోదీ

శుభ్రం చేయాలని నిర్ణయించుకున్నారు. అధికారుల మద్దతుతో, అనంతపురం నీటి రక్షణ ప్రాజెక్టు ప్రారంభించారు. ఈ ప్రయత్నం 10కి పైగా నీటి వనరులను పునరుద్ధరించారు. ఇప్పుడు నీరు.. నీటి వనరులను నింపుతోందని ప్రధాని అన్నారు. ఇక జనవరి 26న, మనం 77వ గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటామని ప్రధాని మోదీ తెలిపారు. మన రాజ్యాంగం ఈ రోజున అమల్లోకి వచ్చింది. జనవరి 26 మన రాజ్యాంగ వ్యవస్థాపకులకు నివాళులర్పించే అవకాశాన్ని అందిస్తుందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. అలాగే, జనవరి 25వ తేదీ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ముఖ్యమైన పండుగలా జరుపుకోవాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. ఓటర్లు ప్రజాస్వామ్యానికి ఆత్మ అని, ఒక యువకుడు మొదటిసారి ఓటరుగా మారినప్పుడల్లా, మొత్తం పొరుగు ప్రాంతం, గ్రామం, నగరం వారిని అభినందించడానికి స్వీట్లు పంచి అభినందించాలన్నారు. ఇది ఓటు వేయడం గురించి అవగాహన పెంచుతుంది. మీకు 18 ఏళ్లు నిండితే, వెంటనే మీరు ఓటరుగా నమోదు చేసుకోండి అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. నదుల గురించి ప్రస్తావించిన ప్రధాని, ఉత్తరప్రదేశ్‌లోని అజంగఢ్ గుండా ప్రవహించే తంసా నదికి ప్రజలు కొత్త జీవం పోయారని ప్రధాని మోదీ అన్నారు. అయోధ్యలో ఉద్భవించి గంగానదిలో కలిసిన ఈ నది ఒకప్పుడు ఈ ప్రాంత ప్రజల జీవితాలకు కేంద్రంగా ఉండేదన్నారు. కానీ కాలుష్యం దాని నిరంతర ప్రవాహానికి అంతరాయం కలిగించింది. దీని తరువాత, స్థానికులు దానిని పునరుద్ధరించడానికి ఒక ప్రచారాన్ని ప్రారంభించారని గుర్తు చేశారు. నదిని శుభ్రపరిచారు. నీడనిచ్చే, ఫలాలను ఇచ్చే చెట్లను దాని ఒడ్డున నాటారు. స్థానిక ప్రజలు విధి నిర్వహణలో నిమగ్నమయ్యారు. అందరి ప్రయత్నాల ఫలంచి, నదిని పునరుద్ధరించారని ప్రధాని ప్రశంసించారు. 'భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థను కలిగి ఉంది' అని ప్రధాని మోదీ అన్నారు. నేడు భారతదేశం ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద స్టార్టప్ పర్యావరణ వ్యవస్థగా అవతరించిందని తెలిపారు. స్టార్టప్ ఇండియా ఈ అద్భుతమైన ప్రయాణంలో హీరోలు మన యువ స్నేహితులు. వారి కంఫర్ట్ జోన్ నుండి బయటపడటం ద్వారా వారు చేసిన ఆవిష్కరణలు చరిత్రలో నమోదు అవుతున్నాయి. AI, స్పేస్, న్యూక్లియర్ ఎనర్జీ, సెమీ కండక్టర్స్, మొబిలిటీ, గ్రీన్ హైడ్రోజన్, బయోటెక్నాలజీ, మీరు ఏమి పేరు పెట్టారో, కొన్ని భారతీయ స్టార్టప్‌లు ఆ రంగంలో పనిచేస్తున్నట్లు కనిపిస్తాయని ప్రధాని మోదీ అన్నారు.

## మహిళలదే ఈ శకం

వందేమాతరం గీత విశిష్టతను వివరిస్తూ.. బంకిం చంద్ర చటోపాధ్యాయ స్వరపరిచిన ఈ గీతం దేశ సాహిత్య జాతీయ ప్రార్థనగా మారిందని రాష్ట్రపతి అన్నారు. తమిళ కవి సుబ్రమణ్య భారతి ఈ గీతాన్ని ఎలా ప్రాచుర్యంలోకి తెచ్చారో గుర్తుచేశారు. అలాగే పరాక్రమ్ దివస్ సందర్భంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ దేశభక్తిని, ఆయన నినాదం జై హింద్ స్ఫూర్తిని యువత పుణికిపుచ్చుకోవాలని పిలుపునిచ్చారు.

**రికార్డులు సృష్టిస్తున్న మహిళలు**

దేశ అభివృద్ధికి సాధికారత కలిగిన మహిళలు అత్యంత అవసరమని రాష్ట్రపతి నొక్కి చెప్పారు. 57 కోట్ల జన్ ధన్ ఖాతాలలో 56 శాతం మహిళలవేనని, 10 కోట్లకు పైగా మహిళా స్వయం సహాయక సంఘాలు దేశాభివృద్ధిలో భాగస్వాములవుతున్నాయని తెలిపారు. మహిళా క్రికెట్ జట్టు ఐసీసీ ప్రపంచ కప్ గెలవడాన్ని, చదరంగంలో సాధించిన విజయాలను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఈ చట్టం దేశంలోని మహిళలను మరింత శక్తివంతం చేస్తుందని, పంచాయతీ రాజ్ సంస్థల్లో ఇప్పటికే 46శాతం మహిళా ప్రాతినిధ్యం ఉండటం గర్వకారణమని అన్నారు.

**ప్రపంచంలోనే వేగవంతమైన ఆర్థిక వ్యవస్థ**

ప్రపంచ దేశాల్లో అనిశ్చితి నెలకొన్నప్పటికీ భారతదేశం స్థిరమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని రాష్ట్రపతి హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే భారత్ ప్రపంచంలోనే మూడవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోందని ఆమె ఆశాభావం వ్యక్తం చేశారు. సేంద్రీయ వ్యవసాయం, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు దేశ భవిష్యత్తుకు కీలక స్తంభాలని ఆమె అభివర్ణించారు.


**అందరి సహకారం.. దేశ ప్రగతికి సోపానం**

దేశ సరిహద్దులను కాపాడే సైనికులు, అంతర్గత భద్రతను పర్యవేక్షించే పోలీసులు, ఆహారాన్ని అందించే రైతులు, పౌరుల ఆరోగ్యం కోసం అహర్నిశలు శ్రమించే వైద్యులు, నర్సుల సేవలను రాష్ట్రపతి కొనియాడారు. విదేశాల్లో ఉన్న భారతీయులు కూడా దేశ ఖ్యాతిని ప్రపంచవ్యాప్తంగా పెంచుతున్నారని ప్రశంసించారు. స్వావలంబన, ప్రగతిశీల భారతదేశం కోసం మనమందరం ఐక్యతతో, సమిష్టి సంకల్పంతో పనిచేయాలి అని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పిలుపునిచ్చారు.

# షాపులు ఇప్పించి భాధితులను ఆదుకుంటాం

- వైకుంఠ ద్వారం నుంచి ఆర్యవైశ్య సత్రం వరకు రోడ్డు భాధితులకు న్యాయం చేస్తాం
- 40మంది భాధితులకు షాపులు మంజూరు చేస్తాం
- భాధితులకు హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్, ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 25:**



శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానం అభివృద్ధిలో భాగంగా కొండ చుట్టూ నిర్మించిన రింగ్ రోడ్డులో వైకుంఠ ద్వారం నుంచి ఆర్య వైశ్య సత్రం వరకు దుకాణాలు కోల్పోయి.. ఉపాధి కరువైన 40 మంది రోడ్డు విస్తరణ బాధితులకు... ఇతరులతో సమానంగా సహాయ పునరావాసం కింద దుకాణాలు కేటాయిస్తామని ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా పదవ వార్డులో కౌన్సిలర్ గా పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ కు ఓటు వేసి గెలిపించాల్సిందిగా ఆయన పదో వార్డు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ముందస్తు ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు.

**మాకు న్యాయం చేయండి...**

యాదగిరిగుట్ట దేవస్థానం అభివృద్ధికి సహకరించాం... రోడ్డు విస్తరణలో దుకాణాలు కోల్పోయాం ... ఉపాధి లేక తమ కుటుంబాలు అల్లాడుతున్నాయని... ఇతరులతో సమానంగా తమ వీధిలోని బాధితులకు కూడా ప్రత్యామ్నాయ ఉపాధి కింద దుకాణాలు కేటాయించాలని పలువురు బాధిత మహిళలు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యకు మొరపెట్టుకున్నారు. అందుకు ఆయన సానుకూలంగా స్పందిస్తూ ప్రజల కన్నీళ్లు తుడవటమే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలోని ప్రజా పాలన లక్ష్యమని.. తెలంగాణ రాష్ట్ర రోడ్డు భవనాలు, సినిమాట్రోఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సహకారంతో తప్పకుండా అందరికి సమానంగా దుకాణాలు కేటాయిస్తామని బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ,మండల అధ్యక్షుడు మంగ సత్యనారాయణ, బందారపు బిక్షపతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుడుగు జీవన్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, వంగపల్లి అరుణ్, పల్లపు బాలయ్య, బాల నర్సయ్య, గౌళికార్ అరుణ రాజేష్, కాటబత్తిని ఆంజనేయులు, బరిగె రామ్ చందర్ తదితరులు పాల్గొన్నారు.



## హత్య కేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 25:**

ఈనెల 23న యాదగిరిగుట్ట మున్సిపల్ పరిధిలోని మైలార్‌గూడెం హరిహర కాటేజీలో రౌడీషీటర్ నిశాంత్ ఠాకూర్ హత్య కేసులో ముగ్గురు నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు యాదగిరిగుట్ట పట్టణ సీఐ భాస్కర్ తెలిపారు. హత్య కేసుకు సంబంధించిన వివరాలను సీఐ భాస్కర్ ఆదివారం విలేఖరులకు వివరించారు. ఈనెల 23న రాత్రి 7 గంటలకు నిశాంత్ ఠాకూర్ హత్య జరిగిందని, మృతుడి అక్క దీపిక ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు. హత్యకేసులో యాదగిరిగుట్ట పట్టణానికి చెందిన వనగంటి ఉపేందర్,ఆకుల బాలమల్లేష్‌ను సన్నిధి హోటల్ దగ్గర,మైలార్‌గూడెం గ్రామానికి చెందిన బెల్లంకొండ సాయికుమార్ తన ఇంట్లో అదుపులోకి తీసుకున్నట్లు సీఐ బాస్కర్ తెలిపారు. ముగ్గురు నిందితులను విచారించిన అనంతరం రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసులో స్కూటీ,హత్యకు సంబంధించిన రెండు కత్తులు, రెండు ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, మిగతా వ్యక్తులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామని యాదగిరిగుట్ట పట్టణ సీఐ బాస్కర్ తెలిపారు.

# పులి జాడ కోసం డ్రోన్లు

- రైతులు భయాందోళనకు గురికావొద్దు
- యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామంలో దూడను చంపిన పులి
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య

**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 25:**



పులి జాడ కోసం డ్రోన్లను వినియోగిస్తామని,ప్రజల రక్షణకు ప్రభుత్వం అన్ని భద్రత చర్యలు తీసుకుంటుందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సూచించారు. ఆదివారం యాదగిరిగుట్ట మండలం రాళ్ల జనగాం గ్రామంలోని వ్యవసాయ బావి వద్ద పులి సంచారం కలకలం రేపింది.ఈ ఘటలో పులి దాడి చేసి ఓ దూడను చంపి రక్తం పిల్చివేసినట్లు గ్రామస్తులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే ప్రభుత్వ విప్,ఆలేరు శాసన సభ్యులు బీర్ల అయిలయ్య సంఘటన స్థలాన్ని సందర్శించి పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా బాధిత రైతులను బీర్ల అయిలయ్య ఓదార్చి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున అన్ని విధాలా సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అటవీ శాఖ అధికారులతో మాట్లాడి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ట్రాప్ కెమెరాలు, డ్రోన్ల కెమెరాలతో సహాయంతో ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి గుర్తించాలని తెలిపారు. రాళ్లజనగాం గ్రామస్తులు అప్రమత్తంగా ఉండాలని, పశువులను రాత్రి వేళల్లో సురక్షితంగా ఉంచుకోవాలని సూచించారు. చీకటి పడే లోపు గ్రామంలోకి రైతులు చేరుకోవాలన్నారు. ఆయన వెంట యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్, ఆటవీ శాఖ అధికారులు, రైతులు, కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.



## ఆశీర్వదించండి.. అభివృద్ధి చేసి చూపిస్తా..

- మాధురి రమేష్ చారి

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ ఎన్నికలకు సంబంధించి 4వ వార్డ్ కౌన్సిలర్ కు పోటీ చేయడానికి స్థానికులు మాధురి రమేష్ చారి సిద్ధమవుతున్నారు. బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాధురి రమేష్ చారి దేవరకద్ర మున్సిపాలిటీ నాలుగో వార్డు బరిలో నిలిచేందుకు ముందుకు వస్తున్నారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ ప్రజల కోసం తపించే మాధురి రమేష్ చారి గారిని ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తానని భరోస ఇస్తున్నారు. వార్డు ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను తన సమస్యలుగా భావించి అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, మున్సిపాలిటీ ఎన్నికల్లో పోటీ చేయడానికి వస్తున్న తనను ఆశీర్వదించాలని మాధురి రమేష్ చారి అంటున్నారు.

## ఆహ ఏమి రుచీ.. తాగనామైమరచి..!!

- గౌడన్నల సాదకభాధకాలు.. అలకరించిన ఆలేరు ఎమ్మెల్యే
- గౌడన్నల అతిథ్యం స్వికరిస్తూ, సురాపానం సేవించిన బీర్ల అయిలయ్య



**జయభేరి, యాదగిరిగుట్ట, జనవరి 25:**

తెలంగాణ రాష్ట్రంలోని గౌడన్నల సహకారానికి అవసరమైన సహకారం అందిస్తామని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య తెలిపారు. ఆదివారం యాదగిరిగుట్ట మండల పరిధిలోని దాతారుపల్లి గ్రామంలో గౌడన్నలు తాటిచెట్ల దగ్గరకు వెళ్లేందుకు వీలుగా రోడ్డు మరమ్మతులు చేసిన సందర్భంగా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సందర్శించారు. గౌడన్నల ఆహ్వానంతో కల్లు తాగి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. గౌడన్నల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తుందని, అన్ని విధాలా ఆదుకుంటామని తెలిపారు. ప్రజల జీవనోపాధికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, గౌడ్ సంఘం నాయకులు,స్థానికులు పాల్గొన్నారు.

## తెలంగాణలో రజకులపై దాడులు అరికట్టాలి

- మొగ్గ అనిల్ కుమార్


**జయభేరి, చింతపల్లి, జనవరి 25:**



గ్రామీణ ప్రాంతాల్లో రజకులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని అఖిల భారత రజక సంఘం జాతీయ అధ్యక్షులు మొగ్గ అనిల్ కుమార్ డిమాండ్ చేశారు. ఆదివారం మల్లారెడ్డిపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో ఆయన మాట్లాడుతూ..ఇదే గ్రామానికి చెందిన బైకని రాములు అనే వ్యక్తి మా రజక బిడ్డ శిరసనగండ్ల శ్రీరాములు వద్ద మూడు సంవత్సరాల క్రితం లక్ష రూపాయలు బదులుగా తీస్కొని నెల క్రితం అడగగా నేను నీకు ఇవ్వను అని డబ్బులు అడిగినందుకు మనసులో పెట్టుకొని దౌర్జన్యం గా ట్రాక్టర్ తో శ్రీరాములు పల్లీలు వెయ్యడానికి వెళ్తుతుంటే మార్గం మధ్యలో కాపు కాసి ట్రాక్టర్ టైర్ బోల్ట్ లు విప్పే పాణ తో తలపై చేతులపై బలంగా కొట్టడం తో గాయలపాలై నడవలేని స్థితిలో కుటుంబ ఆలనా పాలనాకు దూరమయ్యాడన్నారు, ఇట్టి విషయం బాధితుని ఫిర్యాదు మేరకు పోలీసులు విచారణ చేసి అతనిపై కేసు నమోదు చేసి జైలు కు పంపడంతో జిల్లా కలెక్టర్ అతని ఉప సర్పంచ్ చెక్ పవర్ రద్దుచేసారన్నారు.ఇది కుల మతాల, రాజకీయ కక్షలు కావని కేవలం డబ్బుల విషయంలో మా రజక బిడ్డపై దాడి చేసారన్నారు.

ఈ విషయాన్ని యాదవ సంఘ నాయకులతో ప్రెస్ మీట్ నిర్వహించి రాజకీయ కక్షలుగా చిత్రీకరించడం విచారకరమన్నారు. మా రజక బిడ్డ తీసుకున్న అప్పు చెల్లించాలని లేకుంటే మా రజక జాతికి బండకేసి బట్టల మురికి వదిలియడమే కాదు, మా జోలికి వస్తే బండకేసి బాధడం పెద్ద సమస్య కాదన్నారు.

అక్కడక్కడాగ్రామీణ ప్రాంతాల్లో రజకులపై జరుగుతున్న దాడులను ప్రభుత్వం అరికట్టాలని, రజక జాతికి రక్షణ కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.లేని యెడల అఖిల భారత రజక సంఘం తరుపున అన్నిబీసీ కుల సంఘాల మద్దతు కలుపుకుని ఎటువంటి పోరాటం చెయ్యడానికి సిద్ధమన్నారు.ఈ కార్యక్రమం లో రజక సంఘం రాష్ట్ర నాయకులు తేరేటిపల్లి శేఖర్, రజక వృత్తిదారుల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు పుప్పాల లక్ష్మీనారాయణ, బొడ్డు నరసింహ, రవికుమార్, యాదయ్య,హరి, సతీష్,జగన్, సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## జెండా ఆవిష్కరణకు బీఆర్ఎస్ నాయకులు హాజరు కావాలి

- జెట్టి నరసింహారెడ్డి, మున్నూర్ బాలరాజ్

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ కేంద్రంలో సోమవారం ఉదయం 07:30 లకు జరుగు గణతంత్ర దినోత్సవ వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు అందరు హాజరుకావాలని దేవరకద్ర మండలం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మున్నూర్ బాలరాజ్ కోరారు. గణతంత్ర దినోత్సవం వేడుకలను పురస్కరించుకొని దేవరకద్ర మున్సిపాలిటీ స్థానిక పాత బస్టాండ్ దగ్గర జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. కావున ఈ కార్యక్రమంలో దేవరకద్ర మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు హాజరై ఈ వేడుకను విజయవంతం చేయాలని వారు కోరారు.

## సర్పంచ్ అద్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీజేపీ నాయకులు

- అనంతరం సర్పంచ్ కీ సన్మానం చేసిన కనకయ్య, శ్రీకాంత్



**జయభేరి, గజ్వేల్ జనవరి 25 :**

సిద్దిపేట జిల్లా గజ్వెల్ మండలం అక్కరం గ్రామంలో బీజేపీ నాయకులు ఆదివారం గ్రామ సర్పంచ్ గౌలికర్ శ్రీవాణి హన్మంతు సమక్షంలో గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు బూడిగే కనకయ్య, శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా సర్పంచ్ వారికి పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలకు అకర్షితులై పార్టీలో చేరుతున్నారని పార్టీలో చేరే వారికి అన్ని విధాలా అండగా ఉండి గ్రామ అభివృద్ధికి నిరంతరం పాటుపడతామని తెలిపారు. అనంతరం సర్పంచ్ కీ వారు శాలువాతో సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ యాదగిరి, బూడిగే స్వామి, ఎల్లం, నరసింహులు,వార్డు మెంబర్ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## షాద్ నగర్ అభివృద్ధి బాటలో కాంగ్రెస్ పార్టీ

- మున్సిపాలిటీలో రూ.6.75 కోట్ల అభివృద్ధి పనులు
- పలు వార్డుల్లో అభివృద్ధి పనులు
- షాద్ నగర్ మున్సిపల్ సంక్షేమమే లక్ష్యం ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**జయభేరి, షాద్ నగర్, జనవరి 25 :**



షాద్ నగర్ మున్సిపాలిటీ అభివృద్ధికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. అభివృద్ధిలో భాగంగా మున్సిపాలిటీలో ఆదివారం రూ.6.75 కోట్ల అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. మొత్తం 10 వార్డులలో ఈ పనులు ప్రారంభమయ్యాయి. సీసీ రోడ్లు, అంతర్గత కాలువల పనులు ఇందులో ఉన్నాయి. వార్డుల వారీగా తీసుకుంటే పట్టణంలోని 27వ వార్డులో రూ. 60 లక్షలు, 15వ వార్డులో 25 లక్షలు, నాలుగవ వార్డులో 50 లక్షలు, 18వ వార్డులో 50 లక్షలు, 17వ వార్డులో 25 లక్షలు, 19వ వార్డులో 25 లక్షలు, ఏడవ వార్డులో కోటి రూపాయలు, 8వ వార్డులో 40 లక్షలు, పదవ వార్డులో కోటి రూపాయలు, ఒకటో వార్డులో 50 లక్షలు వెచ్చించి ఈ పనులను చేపడుతున్నాడు. అదేవిధంగా కీర్తి అపార్ట్మెంట్ సమీపంలో అంతర్గత కాలువ నిర్మాణానికి కోటి 50 లక్షలు కేటాయించారు. ఆయా వార్డుల్లో యుద్ధప్రాతిపదికన పనులు మొదలు పెట్టడంతో కాలనీ వాసుల నుంచి హర్షం వ్యక్తం చేశారు.

## మహిళా సంఘ భవనానికి 127 గజాల భూమి విరాళంగా అందజేత



**జయభేరి, తుర్కపల్లి, జనవరి 25 :**

తుర్కపల్లి మండలం మల్కాపురం గ్రామంలో మహిళ సంఘ భవన నిర్మాణానికి 127 గజాల భూమిని చెరుకు తోట నరేంద్రరావు విరాళంగా అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సోన్నాయిల రఘు, వార్డు సభ్యులు, గ్రామస్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా సన్మానించారు. గ్రామ అభివృద్ధికి దాతలు సహకరించడం అభినందనీయమని అన్నారు.



# రాచాలలో బిజెపిలోకి భారీ చేరికలు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని అడ్డాకుల మండలం రాచాలలో ఆదివారం రాచాల యువ నాయకుడు కురుమూర్తి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన 50 మంది కార్యకర్తలు బిజెపి పార్టీలో చేరారు. నరేంద్ర మోడీ నాయకత్వం, ఎంపీ డీకే అరుణమ్మ గారు చేసిన అభివృద్ధిని చూసి బిజెపిలో చేరుతున్నట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి కొండ ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ యువకులు రాజకీయాల్లోకి రావాలని, భవిష్యత్తులో పెద్దపెద్ద పదవులు పొందాలని కార్యకర్తలను కోరారు. అలాగే ఆయన గ్రామంలో చెన్నకేశవ స్వామి ఉత్సవాల సందర్భంగా దేవాలయంలో జరిగిన ప్రత్యేక పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డాకుల మండల అధ్యక్షుడు బోయ రమేష్, జిల్లా నాయకులు గట్టు మల్లేష్, జిల్లా కార్యదర్శి రవీందర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకురాలు లక్ష్మి, సాయి, రేకులంపల్లి మనోవర్ధన్, గంటెలి బాలరాజ్, పొన్నక ల్ మల్లేష్, మధుసూదన్, పసుల కురుమూర్తి, ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వడ్డేవాటలో అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కొత్తకోట మండలం వడ్డేవాటలో నూతన గ్రామపంచాయతీ మరియు మహిళా సమాఖ్య భవనాలను ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ప్రారంభించారు. అలాగే గ్రామంలో రెడ్డి అసోసియేషన్ భవన నిర్మాణానికి నిర్వహించిన భూమి పూజ కార్యక్రమంలో కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిని పార్టీ కండువాలు కప్పి ఎమ్మెల్యే జిఎంఆర్ ఘనంగా స్వాగతం పలికారు.

# పూర్వ విద్యార్థుల ఆర్థిక సహాయం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 25 :

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామానికి చెందిన 10వ తరగతి పూర్వ విద్యార్థి తొలి చుక్క స్వరూప భర్త అకాల మరణం చెందడంతో పూర్వ విద్యార్థులు 34,500 రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆదివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి విద్యార్థిని అండగా నిలవరానికి నిర్ణయించి ఆమెకు మనో ధైర్యం కలిగించేలా పూర్వ విద్యార్థులు ఐక్యంగా ముందుకు వచ్చామని అన్నారు. భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందజేస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.

# అంగరంగ వైభవంగా మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవం



జయభేరి, తుర్కపల్లి, జనవరి 25 :

తుర్కపల్లి మండలం పల్లెపహాడ్ గ్రామంలో శ్రీ మల్లికార్జున స్వామి దేవాలయంలో ఆదివారం శ్రీ మల్లన్న స్వామి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ఒగ్గు కళాకారుడు కళ్యాణ తంతును కమనీయంగా నిర్వహించారు. అనంతరం ఒగ్గు కథ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ మాజీ సర్పంచ్ సోక్కుల మోహన్ రెడ్డి దంపతులు అమ్మవారికి ఓడిబియ్యాన్ని సమర్పించి మొక్కలను తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీసర్పంచ్ గుంటి శ్రీశైలం, పెద్ద గురువయ్య, బాల గురవయ్య, గురు శ్రీశైలం, గురు సత్యనారి, గురువయ్య, బాలయ్య, గురు బాలరాజ్, దండ బోయిన రాజు, గోపాల్, ఎర్ర గురువు, పాండు గురవయ్య, జూపల్లి గౌరీనాథ్, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అంబటి చెన్న కిష్టయ్య, కొండాపురం మాజీసర్పంచ్ సింగం వెంకటేశం, గ్రామస్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీశైలం ఘాట్ రోడ్డులో రోడ్డు ప్రమాదం

జయభేరి, మార్కాపురం :

దోర్నాల, శ్రీశైలం ఘాట్ రోడ్డు లో ప్రమాదం జరిగింది. చింతల సమీపంలో అదుపు తప్పి బైకు కొండను ఢీకొట్టిన సంఘటనలో ప్రభుత్వ ఉపాధ్యాయుడు ఆంటోనీ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే మృతి చెందారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మార్కాపురం ఏరియా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

# సమాజానికి మీడియా ఒక దిక్సూచి

- ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచడంలో మీడియా కీలక పాత్ర పోషిస్తుంది
- మీడియా ఒక సమాచార మాధ్యమం
- విజ్ఞానం ప్రజలకు చేరవేసే శక్తివంతమైన సాధనం మీడియా
- జయభేరి ప్రింట్ మీడియా జర్నలిస్ట్ బన్నె శ్రీకృష్ణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి

జయభేరి, షాద్ నగర్, జనవరి 25 :





సమాజానికి మీడియా ఒక దిక్సూచిల పనిచేస్తుంది. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వాలను జవాబుదారీగా ఉంచడంలో కీలక పాత్ర పోషిస్తుంది షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. షాద్ నగర్ జయభేరి ప్రింట్ మీడియా జర్నలిస్ట్ బన్నె శ్రీకృష్ణ 2026 నూతన సంవత్సర క్యాలెండర్ ను షాద్ నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి ఆయన క్యాంపు కార్యాలయంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ.. సమాచారాన్ని అందించడం ప్రపంచంలో జరుగుతున్న పరిణామాలను ఎప్పటికప్పుడు తెలియజేయడంలో అవగాహన కల్పించడంలోనూ సామాజిక, రాజకీయ, ఆర్థిక అంశాలపై ప్రజలకు అవగాహన పెంచడంలోనూ మీడియా పాత్ర చాలా కీలకమైందని ఆయన అన్నారు. జర్నలిస్టులు ప్రజల సమస్యలను వెలికి తీసి ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకొస్తే ప్రజల తక్షణ సమస్యల పరిష్కారం కోసం పూర్తిస్థాయిలో కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాగులపల్లి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నందిమల రాములు గౌడ్, వార్డు సభ్యులు; వానరసి స్వామి, గోడల బౌరయ్య తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ లైన్ పనులకు ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన

జయభేరి, దేవరకద్ర:

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ పరిధిలోని మూసాపేట్ మండలం కొమ్మిరెడ్డి పల్లి గ్రామానికి 24 గంటల నిరంతర విద్యుత్ అందించేందుకు ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ భవన నిర్మాణానికి ఎమ్మెల్యే జిఎంఆర్ శంకుస్థాపన



జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండలం వెంకటగిరిలో నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ఆదివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) శంకుస్థాపన చేశారు. గ్రామంలో 20 లక్షల నిధులతో గ్రామపంచాయతీ నూతన భవనాన్ని నిర్మిస్తున్నారు. అలాగే గ్రామంలో పరువురికి కళ్యాణ లక్ష్మి, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను కూడా ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాసవి మాతను దర్శించుకున్న జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు

జయభేరి, దేవరకద్ర :

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిని ఆదివారం జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షుడు పాలాభి రామ్మోహన్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా ఆయన దేవాలయానికి వచ్చి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం తీర్థప్రసాదాలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయనకు దేవస్థానం అర్చకుడు తరిమల హరిశంకర్ శర్మ ఆశీర్వచనం పలికారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, రాజ నరసింహ, దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి, జిల్లా యువజన సంఘం అధ్యక్షుడు దోమ హరికాంత్, చంద్రయ్య, శ్రీనివాసులు, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులతో పాటు స్థానిక ఆర్యవైశ్యు లు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# గత పాలకుల హయాంలో కుంటుపడిన అభివృద్ధి

- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ ఆరోపణ
- భూత్పూర్ లో కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

జయభేరి, దేవరకద్ర :



గత బిఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధిని పూర్తిగా విస్మరించిందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) ఆరోపించారు. భూత్పూర్ మున్సిపాలిటీ 1వ వార్డ్ కౌన్సిలర్ బాల కోటి మరియు వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తలు ఆదివారం ఎమ్మెల్యే జిఎంఆర్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. అలాగే బిఆర్ఎస్ పార్టీకి చెందిన ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు, భూత్పూర్, అమిస్తాపూర్, వివిధ తండాలకు చెందిన వందలాది మంది బిఆర్ఎస్ కార్యకర్తల బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పార్టీలో చేరిన వారు మాట్లాడుతూ.. ఎమ్మెల్యే జియంఆర్ చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షితులై మూకుమ్మడిగా కాంగ్రెస్ పార్టీలో చేరామన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించారు. గత పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో భూత్పూర్ మున్సిపాలిటీ లోని తండాలకు రోడ్లు వేయలేదని, భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధిని పట్టించుకోలేదని గత ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే భూత్పూర్ మున్సిపాలిటీ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ ఉంచి, మున్సిపాలిటీలోని సమస్యలను గుర్తించి రోడ్లు, డ్రైనేజీలు వ్యవస్థను మెరుగుపరచారన్నారు. ఇటీవల 20 కోట్ల నిధులతో మున్సిపాలిటీ లో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకున్నామని గుర్తు చేశారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో నియోజకవర్గం లోని మూడు మున్సిపాలిటీలు దేవరకద్ర, భూత్పూర్, కొత్తకోట మున్సిపాలిటీలలోని 37 వార్డ్ లలో కాంగ్రెస్ పార్టీ గెలిచి, మూడు మున్సిపాలిటీలను గెలుచుకుంటామని ఎమ్మెల్యే ధీమా వ్యక్తపరిచారు.

# మాజీ శాసనసభ్యులు సమక్షంలో చేరికలు

జయభేరి, పీఏ పల్లి :



కాంగ్రెస్ మోసపూరిత పాలనను ప్రజలు గమనిస్తున్నారు. రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీలపై గులాబీ జెండా ఎగరడం ఖాయం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం పీఏ పల్లి మండలం అక్కంపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీ నుంచి మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. కేసీఆర్ హయాంలో పట్టణ ప్రగతి ద్వారా ప్రతినెలా నిధులు విడుదల చేసి పట్టణాలను సుందరంగా తీర్చిదిద్దాడం జరిగింది అని ఆయన అన్నారు.

కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రూపాయి కూడా విడుదల చేయడం లేదు అని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వం విఫలమైంది అని ఆయన తెలిపారు. అధికారంలోకి రావడమే లక్ష్యంగా కాంగ్రెస్ 420 హామీలు ఇచ్చింది. ఇప్పుడు ఆరు గ్యారెంటీలను అమలు చేయడంలో పూర్తిగా చేతులెత్తేసింది అని ఆయన తెలిపారు. మహిళలకు, యువతకు, రైతులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయని ప్రజలు నిలదీస్తున్నారు అని ఆయన అన్నారు. కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు ఇవ్వడం లేదు. దళిత బంధు, బీసీ బంధు పథకాలను పూర్తిగా పక్కన పెట్టారు అని ఆయన అన్నారు. పేదల సంక్షేమాన్ని ఈ ప్రభుత్వం పూర్తిగా విస్మరించింది అని ఆయన తెలిపారు. మున్సిపాలిటీ ఎన్నికలలో కార్యకర్తలు, నాయకులు ప్రభుత్వ వైఫల్యాలను ఇంటింటికీ తీసుకెళ్లి ప్రజలను చైతన్యపరచాలి కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి, మునగాల అంజి రెడ్డి, మద సుధాకర్ గౌడ్, బొడ్డుపల్లి మహేందర్, గుడిపల్లి సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, ఎర్ర యాదగిరి, రమావత్ తులిసిరం, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రథసప్తమి వేడుకలు

జయభేరి, దేవరకద్ర :



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం కేంద్రంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి సమేత కాశీ విశ్వేశ్వర స్వామి దేవస్థానంలో వెలిసినటువంటి శ్రీ అభయాంజనేయ స్వామి సన్నిధిలో ఆదివారం రత సప్తమి పవిత్ర కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రథసప్తమి సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ హరిశంకర్ శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాలు, జలాభిషేకలతో పాటు పంచవర్ణాలతో పాటు అభిషేకం నిర్వహించారు.

అదేవిధంగా దేవరకద్ర ఆర్యవైశ్య మహిళ సంఘం తరపున 41 రోజు మండల ఆరాధన తో పాటు ప్రతి ఒక్కరి గృహంలో 41 గృహాలలో గృహాలలో హనుమాన్ చాలీసా పారాయణం చేసి 41 రోజు పూర్తి చేసుకున్న సందర్భంగా మహిళా సంఘం ఆధ్వర్యంలో ఈ యొక్క కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. అందులో భాగంగానే ఆలయంలో వెలిసినటువంటి సర్వ దేవతామూర్తులకు అందరికి కూడా పంచామృతాలతో పాటు పంచవర్ణాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో దేవస్థానం చైర్మన్ కల్వ కన్నయ్య శెట్టి, మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులా రాణి, ఆర్యవైశ్య యువజన జిల్లా అధ్యక్షులు దోమ హరి కాంత్ లతోపాటు ఆర్యవైశ్య సంఘ సభ్యులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయం కోసం పోరాటంలో భరోసా
# దౌర్జన్యాలకు తలవంచని నేత



● ఈటల రాజేందర్ గారికి ఏకశిలా నగర్ బాధితుల కృతజ్ఞతలు

**జయభేరి, మేడ్చల్ :**

ఏకశిలా నగర్ ప్లాట్ ఓనర్స్‌తో కలిసి మేడ్చల్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మాజీ ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి, ఏకశిలా నగర్ బాధితుల పక్షాన నిరంతరం అండగా నిలిచినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏనుగు సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం అయినా, ఇప్పుడున్న ప్రభుత్వం అయినా ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా కబ్జా ద్వారాలు ప్రభుత్వాల వైపే వెళ్లి, ప్రభుత్వ భూములు, దళితుల భూములు, ప్లాట్‌లపై దౌర్జన్యాలు చేసి లాక్కోవడం వంటి అక్రమాలకు పాల్పడ్డారని తీవ్రంగా విమర్శించారు. మేడ్చల్ నియోజకవర్గంలో అతిపెద్ద లేఅవుట్ అయిన ఏకశిలా నగర్‌లో గత ఒక సంవత్సరం కాలంగా బాధితుల పక్షాన నిలబడి, ఎంపీ ఈటల రాజేందర్ స్వయంగా కాలనీకి వచ్చి సమస్యలను పరిశీలించారని తెలిపారు.
అయితే, అక్కడికి వచ్చినందుకే తమపై అక్రమ కేసులు నమోదు చేయడం, 15 రోజుల క్రితం 100 మంది గుండాలతో హత్యాయత్నానికి పాల్పడటం అత్యంత దారుణమని అన్నారు. అయితే, ఏకశిలా నగర్‌లో పెద్ద ఎత్తున నిర్వహించిన ధర్నా ఫలితంగా, 24 గంటల్లోనే రౌడీ మూకలను అరెస్టు చేయించడం జరిగిందని, ఇందుకు ఈటల రాజేందర్ కృషి అమోఘమని ప్రశంసించారు. ఇంకా మిగిలిన నిందితులనూ వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు.
అలాగే, బాధితులకు అవసరమైన పర్మిషన్లు మంజూరు చేయించడంలో, కరెంట్ సమస్యపై సంబంధిత అధికారికి స్వయంగా ఫోన్ చేసి పరిష్కారం చూపినందుకు కృతజ్ఞతలు తెలిపారు. స్తంభాలు, మౌలిక వసతులు సహా ఏ సమస్య ఎదురైనా బాధితుల పక్షాన బీజేపీ పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని హామీ ఇచ్చారు.
అక్రమాలు, దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగుతుందని, న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేది లేదని స్పష్టం చేశారు.



## మారుమోగిన శివనామస్మరణ

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని కౌకుంట్ల మండల కేంద్రంలో స్థానిక శివాలయం వద్ద ఆదివారం జ్యోతిర్లింగాల మహా పడి పూజ కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముందుగా పూజా కార్యక్రమంలో అఖండ దీపారాధన, గోత్రనామాలతో సంకల్పము, కలశపూజ మరియు గణపతి పూజ కార్యక్రమాలను నిర్వహించారు. ఒక్కొక్క జ్యోతిర్లింగానికి పంచామృతాలతో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అభిషేక అనంతరము బిల్వాష్టకము, శివాష్టకము, లింగాష్టకం, శరణు ఘోష శివగోష లతోపాటు స్వామివారికి మహా నైవేద్యం, మహా మంగళహారతి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. పూజా కార్యక్రమానికి గోపన్ పల్లి, పుట్టపల్లి, రాజోలి, ఇస్రంపల్లి, వెంకటగిరి, వెంకంపల్లి, పేరూర్ లకు చెందిన దాదాపు 150 మంది శివ స్వాములు పాల్గొన్నారు. శివ స్వాములకు బిక్ష కార్యక్రమం నిర్వహించారు. అలాగే భజన కార్యక్రమము నిర్వహించారు. తెల్లవారుజామున పార్వతి పరమేశ్వర స్వామి వారి పల్లకి సేవ నిర్వహించారు. గ్రామస్తులంతా ఎల్లవేళలా ఆయు రారోగ్యాలను ప్రసాదించి గ్రామాన్ని, మమ్ములను కాపాడాలని గ్రామ ప్రజల సంకల్పం మేరకు గోపన్ పల్లి మఠం సురేష్ స్వామి ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలను నిర్వహించి గ్రామ భక్తాదులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# నాకు అండగా ఉండండి..
# మరింత అభివృద్ధి చేస్తా..



● హుస్నాబాద్ మీడియా సమావేశంలో రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

**జయభేరి, హుస్నాబాద్ :**

హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి స్థానిక శాసన సభ్యుడిగా కాంగ్రెస్ పార్టీని గెలిపించి జరుగుతున్న అభివృద్ధికి మరింత ప్రోత్సాహాన్ని అందించేలా నన్ను దీవించాలని హుస్నాబాద్ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్న.. హుస్నాబాద్ ఒకే అంశానికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగేలా చర్యలు తీసుకుంటున్న.. హుస్నాబాద్ అంటే వెంటనే స్పందించేలా రాష్ట్రంలో మంచి గుర్తింపు తీసుకొస్తున్న.. పార్లమెంట్ ఎన్నికల్లో ఏడు శాసన సభ నియోజకవర్గల కంటే హుస్నాబాద్ లోనే 23 వేల మెజారిటీ ఇచ్చారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో హుస్నాబాద్ నుండి మెజారిటీ ఇచ్చారు. గౌరవెల్లి ప్రాజెక్ట్ కి సంబంధించి 3090 ఎకరాలకు 3070 ఎకరాలకు పేమెంట్ ఐపోయింది. గౌరవెల్లి ప్రాజెక్ట్ పూర్తి చేసి హుస్నాబాద్ ప్రాంతాన్ని సస్య శ్యామలం చేస్తాం. హుస్నాబాద్ కరీంనగర్ మధ్య నాలుగు లైన్ ల రహదారి వేసుకుంటున్నాం. ఎల్కతుర్తి సిద్దిపేట మధ్య జాతీయ రహదారు పనులు వేగవంతం చేశాం. హుస్నాబాద్ అక్కన్నపేట కు నాలుగు లైన్ ల రోడ్డు వేస్తున్నాం. తాగునీటి సమస్య పరిష్కారం చేసుకున్నాం. 250 పడకల ఆసుపత్రి నిర్మాణం జరుగుతుంది..పీజీ కాలేజీ వస్తుంది.. ఇక్కడే సూపర్ స్పెషాలిటీ డాక్టర్స్ ఉండనున్నారు. చౌటపల్లి వద్ద ఇండస్ట్రియల్ ప్రాజెక్ట్ వస్తుంది.. అక్కడ భూములకు సంబంధించి రైతులకు పేమెంట్ చేయడం జరుగుతుంది. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు సుందరీకరణ అభివృద్ధి పనులు పూర్తి చేస్తున్నాం.. మరింత ఆహ్లాదకరంగా ఉండేలా పర్యాటక ప్రాంతం చేస్తున్నాం. కొత్త చెరువు 7.79 కోట్లు, పల్లె చెరువు ,ఎల్లమ్మ చెరువు కాలువల పునరుద్ధరణకు మరో 3 కోట్లు మంజూరు అయ్యాయి. హుస్నాబాద్ లో 32 సెంటీమీటర్ల వర్షం పడితే డ్రైనేజీ సమస్య వచ్చింది. ముఖ్యమంత్రిని కోరితే శాశ్వత పరిష్కారం అయ్యేలా ప్రణాళికలు చేస్తున్నాం.
ఎల్లమ్మ చెరువు నుండి డిస్ట్రిబ్యూటరీ సిస్టమ్ ద్వారా తాగునీటికి ఏర్పాట్లు చేస్తున్నాం.. అభివృద్ధిలో కుల సంఘాల భవనాలు, మున్సిపాలిటీ సుందరీకరణ, అర్బన్ ఫారెస్ట్ ట్రెక్కింగ్, రాయికల్ వాటర్ ఫాల్స్,మహా సముద్రం గండి, భైరవ స్వామి గుడి ఇలా టూరిజంగా అభివృద్ధి చేస్తున్నాం. ఇండోర్ స్టేడియం వద్ద స్విమ్మింగ్ పూల్ ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తాం.. మోడల్ స్కూల్ పక్కన ఉన్న ఖాళీ ప్రాంతంలో చిల్డ్రన్ పార్క్ కి శంకుస్థాపన చేస్తున్నాం.. దేవతల బావి, పాత ఎమ్మార్వో ఆఫీస్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ లు ఏర్పాటు చేస్తున్నాం.. నల్ల వాడుతున్న వారికే పన్ను ఇచ్చేలా చర్యలు తీసుకుంటాం.. హుస్నాబాద్ ప్రాంతానికి తలమానికం శాతవాహన యూనివర్సిటీ ఇంజనీరింగ్ కాలేజీ కి ముఖ్యమంత్రి తో శంకుస్థాపన చేసుకున్నాం.. శాశ్వత భవనాలు నిర్మాణం చేసుకుంటున్నాం.. 8.5 కోట్లతో ఆర్టీఏ కార్యాలయం శంకుస్థాపన చేసుకున్నాం.. తిరుమల తిరుపతి దేవస్థానానికి ఆరు ఎకరాల స్థలం కేటాయించడం..నారా చంద్రబాబు నాయుడు గారు ప్రామిస్ చేశారు ఇక్కడ ఇస్తామని.. ఎలుకతుర్తి జంక్షన్ అభివృద్ధి చేసుకున్నాం..నవోదయ పాఠశాల తీసుకొస్తున్నాం.హుస్నాబాద్ ను కరీంనగర్ లో కలుపుతామని అప్పటి పీసీసీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు... కచ్చితంగా కలుస్తాం.. అప్పటి ఎమ్మెల్యే సతీష్ బాబు హుస్నాబాద్ సిద్దిపేట జిల్లాలో కలుపుతుంటే ఏం చేశారు.. స్వయంగా ముఖ్యమంత్రి మీ ఇంట్లో ఉండేవారు హుస్నాబాద్ ప్రాంతానికి ఒక్క విద్య సంస్థ అయిన తెచ్చార...? డిగ్రీ కాలేజీ భవనం నిర్మించుకున్నప్పటికీ ఎందుకు షిఫ్ట్ చేయలేదు.. ఏటిసి కి శంకుస్థాపన చేసుకున్నాం. అంతర్జాతీయ క్రికెట్ స్టేడియానికి 20 ఎకరాల స్థలం త్వరలో కేటాయిస్తాం.. హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ ఇక్కడ స్టేడియం నిర్మిస్తామని చెప్పారు. గతంలో వారి అభివృద్ధి.. ఇప్పుడు ఈ రెండు సంవత్సరాల కాలంలో నేను చేసిన అభివృద్ధి గమనించండి.

**నాకు అండగా ఉండండి..**
**మరింత అభివృద్ధి చేస్తా..**

హుస్నాబాద్ ఆరోగ్య నియోజకవర్గంగా ఉండాలని నియోజకవర్గ మొత్తం స్టీల్ బ్యాంక్ ఇచ్చాం.. ఎవరికైనా అనారోగ్యం అయితే మా మనిషి పెట్టి హైదరాబాద్ లో చికిత్స అందిస్తున్నాం.. హుస్నాబాద్ నియోజకవర్గంలో ఉన్న 7 మండలాల్లో ఏడు మెడికల్ కాలేజీలను దత్తత ఇచ్చి వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నాం.. పాలిటెక్నిక్ కాలేజీ కిరణ్ కుమార్ రెడ్డి హయంలోనే వచ్చింది. హుస్నాబాద్ నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం కోరుతున్న.. వివక్ష లేకుండా మా అభ్యర్థులను గెలిపించండి. 10 సంవత్సరాలుగా ఒక్క డబుల్ బెడ్ రూం ఇవ్వలేదు.. మేము నియోజకవర్గంలో 3500 ఇందిరమ్మ ఇళ్లు వచ్చాయి.. టౌన్ లో 500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం.. 10 సంవత్సరాలుగా ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు.. మేము అర్హత ఉన్న వారందరికీ రేషన్ కార్డులు ఇస్తున్నాం.. ఇది ఎన్నికల కొరకు కాదు నిరంతర ప్రక్రియ.. దేశంలో 29 రాష్ట్రాలకు సన్న బియ్యం పంపిణీ ఒక తెలంగాణ లోనే ఇస్తున్నాం. హుస్నాబాద్ పట్టణంలో 80 శాతానికి పైగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం.. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నాం.. ఇప్పటి వరకు 9 వేల కోట్ల రూపాయలు విలువైన ప్రయాణం చేశారు.. 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నాం. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యం తో అనేక కార్యక్రమాలు పథకాలు చేపట్టాం. గిరిజనులకు సంబంధించి అనేక కార్యక్రమాలు చేపడుతున్నాం.. జర్నలిస్ట్ ల సమస్యలు పరిష్కారం చేశాం.. రాష్ట్ర వ్యాప్తంగా 121 మున్సిపాలిటీలలో మంత్రులకు, ఎమ్మెల్యే లకు, అధికారులకు రిజర్వేషన్లు పై సంబంధం లేదని చెప్పాను.. ఆశావహులు పోటీ చేయాలనుకునే వారు ఉన్న.. రిజర్వేషన్లు పారదర్శకంగా జరిగింది. గత ప్రభుత్వం రిజర్వేషన్లు వారికి అనుకూలంగా ఎక్కడికక్కడ మార్చుకున్నారేమో..ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు. హుస్నాబాద్ అన్ని వర్గాల ప్రజలు నన్ను ఆశీర్వదించారు..సర్పంచ్ ఎన్నికలు, పార్లమెంట్ ఎన్నికలు, ఎమ్మెల్సీ ఎన్నికల్లో మద్దతు తెలిపినట్టు ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో అండగా నిలవండి మాకు మద్దతు తెలపండి..



## క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చు

**జయభేరి, మేడిపల్లి :**

GHMC మేడిపల్లి డివిజన్ పరిధిలోని సాయి హిల్స్ కాలనీలో "కార్ల్ బ్యాడ్మింటన్ అకాడమీ 4వ వార్షికోత్సవ వేడుకలను" నిర్వాహకులు మూలే నళిని మధుసూదన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 25వ డివిజన్ మాజీ కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి మాట్లాడుతూ.. క్రీడలతో మానసిక ఉల్లాసం, ఉత్సాహంతో పాటు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉండటానికి ఎంతో దోహదపడుతుందని, క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెంపొందించు కోవచ్చని అన్నారు. ఇక్కడ శిక్షణ పొందిన వారు రాష్ట్ర, జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా తయారు కావాలని అకాంక్షించారు. అనంతరం 4వ వార్షికోత్సవ సందర్భంగా పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కోచ్ లు కోచ్ లు, విజేతలు వారి తల్లితండ్రులు కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## చెన్నపార్య శతకం


తే.గీ. గుండెరావు హర్కారె మీ గురువు యగుట
పూర్వ జన్మలో మీయొక్క పుణ్యమనుచు
తలచి యుంటిరి దానినే దైవకృపగ
చిత్స్వరూపు గొలిచెడి చెన్నపార్య!

ఆ.వె. పండితుండు చూడ పండ్రెండు భాషల
రాష్ట్రపతియు నతని లక్షణముగ
సత్కరించినాడు సముచిత రీతిగా
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్య!

ఆ.వె. అతనివద్ద మీరు అధ్యనము జేసి
సంస్కృతములోన చదివినారు
కావ్యములను కొన్ని కడు శ్రద్ధతోడను
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్య!

ఆ.వె. ప్రతిదినమ్ము వారి పాఠాలు వినుచుండి
"తాత!" యనుచు ప్రేమ తననుబిల్చి
ప్రేమ చూపినట్టి ప్రియమైన శిష్యులు
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్య!

ఆ.వె. చదువ నేర్చినారు సంస్కృత కావ్యాలు
వయసు ఇరువదేండ్లు వచ్చు సరికి
సమయమెట్లు దొరికె? చదువు కొనగ మీకు
చిత్స్వరూపు గొలుచు చెన్నపార్య!



జక్కని వేంకటరాజం
సిరిసిల్ల. 94400 21734

## ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలికి ఘన సన్మానం



**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో ఆదివారం ఆర్య వైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజుల రాణిని ఘనంగా సన్మానించారు. ఆర్యవైశ్య మహిళా సంఘం తరపున 41 రోజులు మండల ఆరాధనతో పాటు ప్రతి ఇంట్లో 41 గృహాలలో హనుమాన్ చాలీసా పారాయణ కార్యక్రమాన్ని నిర్వహించారు. దీంతో ఈ కార్యక్రమానికి బాధ్యత వహించిన మంజులరాణికి ఈ సందర్భంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రైతు మార్ట్ ప్రారంభించిన ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి



**జయభేరి, షాద్ నగర్, జనవరి 25 :**

షాద్ నగర్ పట్టణంలోని విజయనగర్ కాలనీలో నూతనంగా మధుసూదన్ రెడ్డి ఏర్పాటు చేసిన రైతు మార్ట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి మాట్లాడుతూ... పరిగెడుతున్న ప్రపంచంలో నూతన విధివిధానాలతో వ్యాపారస్తులు కొత్త ఆవిష్కరణలు కొత్త కమ్యూనికేషన్ తో ముందుకు కొనసాగి ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్లు ప్రశాంత్ రెడ్డి,రంగయ్య గౌడ్,మాజీ ఎంపిటిసి భార్గవ్, మాజీ ఉపసర్పంచ్ మన్మధ రెడ్డి, టి జి ఆర్ ఎస్ ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు వెంకట్ రెడ్డి,ప్రముఖ రిపోర్టర్ మోహన్ రెడ్డి, నాయకులు శ్రీకాంత్ గౌడ్,చక్రం రెడ్డి దినేష్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది

● యువత క్రీడలలో రాణించాలి



**జయభేరి, దేవరకొండ :**

క్రీడలతో శరీర దృఢత్వం పెంపొందుతుంది అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం కొండమల్లెపల్లి మండలం గౌరికుంట తండాలో జిల్లా స్థాయిలో క్రికెట్ టోర్నమెంట్ ను మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... యువత అన్ని రంగాల్లో రాణించాలని అని ఆయన అన్నారు. యువత క్రీడలలో రాణించాలని ఆయన సూచించారు. నియోజకవర్గంలోని క్రీడాకారులకు అండగా ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రమావత్ దీప్ల నాయక్, బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం మండల అధ్యక్షులు రమావత్ తులసిరామ్, ఇస్లావత్ అభిషేక్ నాయక్, గుండెబోయిన లింగం యాదవ్, పంది హరికృష్ణ,శివ, శ్రీరాములు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## గోపాలమిత్రుల సమస్యలకు శాశ్వత పరిష్కారం

● రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రిని కలిసిన రాష్ట్ర గోపాలమిత్ర అధ్యక్షులు, గోపాలమిత్ర సభ్యులు



**జయభేరి, హుస్నాబాద్ :**

హుస్నాబాద్ శాసన సభ్యుల కార్యాలయంలో రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర కార్యవర్గం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసారు. గోపాలమిత్ర రాష్ట్ర అధ్యక్షులు తాళ్ళపల్లి శ్రీనివాస్ గౌడ్ ని మంత్రి శాలువాతో సన్మానించి, నూతన కార్యవర్గ సభ్యులకు మిఠాయిలు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ.. గోపాలమిత్రుల సమస్యలను మంత్రికి విన్నవించారు. సానుకూలంగా స్పందించిన మంత్రి వీలైనంత త్వరగా గోపాలమిత్రుల సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పిస్తామని ప్రభుత్వం తరుపున హామీ ఇచ్చినట్లు తెలియజేశారు. గతంలో కూడా గోపాలమిత్రులు సమస్యల పరిష్కారం కోసం 2017 సంవత్సరంలో స్థానిక కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించిన సమయంలో మన ప్రభుత్వం ఏర్పాటు కాగానే మీ సమస్యలన్నీ పరిష్కరిస్తామని, అలాగే గోపాల మిత్రులకు ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అప్పటి నుండి ఇప్పటి వరకు ప్రతి నిత్యం వెన్నంటే ఉంటూ తాత్కాలిక సమస్యల పరిష్కారం చూపిస్తూనే వచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్య వర్గ సభ్యులతో పాటు రాష్ట్ర వ్యాప్తంగా ఉన్నటువంటి గోపాలమిత్రులు హాజరై మంత్రి వర్యులుకు, ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# ప్రతి సంక్రాంతికి వస్తూనే ఉంటాం..
## ధనాధన్ ఇస్తూనే వుంటాం : వెంకటేష్

మెగాస్టార్ చిరంజీవి, హిట్ మెషిన్ అనిల్ రావిపూడి ల ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ 'మన శంకర వర ప్రసాద్ గారు'. విక్టరీ వెంకటేష్ కీలక పాత్రలో అలరించారు. షైన్ స్క్రీన్స్, గోల్డ్ బాక్స్ ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై సాహు గారపాటి, సుస్మిత కొణిదెల నిర్మించిన ఈ చిత్రంలో నయనతార కథానాయికగా నటించారు. శ్రీమతి అర్చన ఈ చిత్రాన్ని ప్రెజెంట్ చేశారు. సంక్రాంతి కానుకగా ప్రపంచవ్యాప్తంగా జనవరి 12న విడుదలైన ఈ చిత్రం మెగా బ్లాక్ బస్టర్ సక్సెస్‌ని అందుకొని రికార్డ్ బ్రేకింగ్ కలెక్షన్స్ తో హౌస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ ఆల్ టైం ఇండస్ట్రీ హిట్ (రీజనల్ ఫిల్మ్స్) సెలబ్రేషన్ ని గ్రాండ్ గా నిర్వహించారు. ఈ వేడుకలో సినిమా యూనిట్, డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిబిటర్స్ కి షీల్డ్స్ అందించారు. దర్శకులు కె రాఘవేంద్రరావు, వివి వినాయక్, నిర్మాత దిల్ రాజు, సుప్రియ యార్లగడ్డ పలువురు ప్రముఖులు ఈ వేడుకలో పాల్గొన్నారు. మన శంకర వర ప్రసాద్ గారు సినిమాలో కీలక పాత్రలో నటించారు వెంకటేష్. చిరంజీవి, వెంకీ సీన్స్ కు థియేటర్స్ లో ఆడియన్స్ పడిపడి నవ్వుకున్నారు. ఇక ఈ సక్సెస్ ఈవెంట్ లో విక్టరీ వెంకటేష్ మాట్లాడుతూ.. సంక్రాంతికి వచ్చి చిరంజీవి గారు ధనాధన్ చేశారు అన్నారు. అలాగే ఆయన మాట్లాడుతూ.. అద్భుతమైన విజయాన్ని ఇచ్చిన తెలుగు ప్రేక్షకులందరికీ థాంక్యూ. మీ అందరి ఆదరణతో ఈ సినిమా తెలుగు ఫిలిం ఇండస్ట్రీలో బిగ్గెస్ట్ హిట్ అయింది. అన్ని ఆల్‌టైమ్ రికార్డ్స్‌కి చిరంజీవి గారు అర్హులు. ఇంత అద్భుతమైన సినిమాలో నేను భాగమవడం చాలా ఆనందంగా ఉంది. డైరెక్టర్ అనిల్ కి థాంక్యూ. ఆయన టీమ్ అందరికీ కంగ్రాచ్యులేషన్స్. ఈ సినిమాకి పని చేసినమిగతా టెక్నీషియన్స్ అందరికీ కంగ్రాజులేషన్స్. మంచి సూపర్ డూపర్ హిట్ ఇచ్చిన సుస్మిత, సాహుకి కంగ్రాట్స్. ఇలాంటి విజయాలు మరెన్నో రావాలని కోరుకుంటున్నాను. మీడియా మిత్రులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. వాళ్ళు ఎప్పుడు కూడా మంచి కమర్షియల్ ఎంటర్ టైనర్స్ ని ప్రోత్సహిస్తారు. ఈసారి కూడా ఎంకరేజ్ చేసినందుకు చాలా థాంక్స్. ఇక్కడికి విచ్చేసిన డిస్ట్రిబ్యూటర్స్, ఎగ్జిక్యూటివ్ అందరికీ అభినందనలు. ఎప్పుడు సంక్రాంతికి వస్తూనే ఉంటాం ధనాధన్ ఇస్తూనే వుంటాం అని వెంకీ అన్నారు.

# ఆ షోలో 9 నెలల వరకు డబ్బులు ఇవ్వలేదు..



బుల్లితెరపై జబర్దస్త్ కామెడీ షో ఎంతో మందికి జీవితాన్ని ఇచ్చింది అని చెప్పడంలో సందేహం లేదు. ఇప్పటికే చాలా మంది నటీనటులు ఈ షో ద్వారా పాపులర్ అయ్యారు. అందులో రాజమౌళి ఒకరు. ఈ పేరు కంటే జబర్దస్త్ రాజమౌళి చెబితే ఠక్కున గుర్తుపట్టేస్తారు. తన హాస్య పాత్రలతో తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకున్న నటుడు, ఇటీవల సినిమాలలో అవకాశాలు రావడంతో జబర్దస్త్ నుండి విరామం తీసుకున్నారు. ఆయన లక్ష్యం ఎప్పుడూ వెండితెరపై కనిపించడమేనని తెలిపారు. ప్రస్తుతం తెలుగులో పలు చిత్రాలలో నటిస్తున్నారు. సినిమాలలో కేవలం కామెయో రోల్స్ కాకుండా, పూర్తి నిడివి గల పాత్రలు పోషిస్తున్నట్లు రాజమౌళి వెల్లడించారు. సినిమాలలో అవకాశాలు ఎక్కువగా రావడం వల్లే బ్రేక్ తీసుకున్నానని, జబర్దస్త్ టీం గానీ, తాను గానీ ఒకరినొకరు విడిచిపెట్టలేదని స్పష్టం చేశారు. తన ప్రధాన లక్ష్యం వెండితెరపై నటుడిగా నిలదొక్కుకోవడమేనని అన్నారు. తన మొదటి స్టేజ్ పెర్ఫార్మెన్స్ నాల్గవ తరగతిలో జంగిల్ గూడెం గ్రామంలోని స్కూల్‌లో జరిగిందని, ఆ తర్వాత డిగ్రీలో NSS క్యాంపులలో కూడా ప్రదర్శనలు ఇచ్చానని గుర్తు చేసుకున్నారు. తన చిన్నతనంలోనే తన తండ్రి కళాకారుడని, ఆయన నాటకాలు వేసేవారని తెలిపారు. తన తండ్రి తాను సినీ రంగంలోకి రాకముందే చనిపోయారని, తన పేరు రాజమౌళి అని తన తల్లిదండ్రులు పెట్టారని, ఎస్.ఎస్. రాజమౌళి ఫేమస్ అయిన తర్వాత పెట్టుకున్న పేరు కాదని స్పష్టం చేశారు. భోలే సార్, ఎలందర్, బలగం వేణు వంటి వారు తన కెరీర్ ఎదుగుదలకు తోడ్పడ్డారని పేర్కొన్నారు. 2014లో బలగం వేణు టీమ్ ద్వారా జబర్దస్త్‌లో తన ప్రయాణం మొదలైందని, ఆ తర్వాత ఆర్.పి. బుల్లెట్ భాస్కర్ టీమ్‌లతో కలిసి పనిచేశానని గుర్తు చేసుకున్నారు. జబర్దస్త్ షోలో ముందు 9 నెలల వరకు డబ్బులు ఇవ్వలేదని.. వేణు అన్న మొదటిసారి పదివేల చెక్ ఇవ్వడంతో సంతోషానికి అవధులు లేవని అన్నారు. తెలంగాణ కళాకారులకు తెలంగాణ సాంస్కృతిక శాఖలో కేసీఆర్ ఉద్యోగాలు ఇచ్చారు.. తనకు కూడా ఉద్యోగం వచ్చిందని తెలిపారు. రసమయి బాలకిషన్ అప్పుడు ఛైర్మన్ అని.. కళాకారులు టీవీ, సినిమాల్లో చేయొద్దు అని ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు చెప్పారని.. దీంతో జబర్దస్త్ షోకు దూరమయ్యాయని అన్నారు. ఆ త్రవాత రసమయిని కలిసి జబర్దస్త్ చేస్తానని రిక్వెస్ట్ చేయడంతో ఒప్పుకున్నారని అన్నారు.



# ఆ స్టార్ హీరోతో మూవీ నా కెరీర్‌కు మైలురాయి..

అనన్య నాగళ్ళ తన సినీ కెరీర్, వకీల్ సాబ్ అనుభవాలు, ఇండస్ట్రీలోని అవకాశాలపై ఇటీవల ఇంటర్వ్యూలో కీలక విషయాలు పంచుకున్నారు. ఖమ్మం నుంచి వచ్చినా, తెలుగు అమ్మాయిగా దీర్ఘకాలిక కెరీర్‌ను ఆశిస్తున్నానన్నారు. వకీల్ సాబ్ చిత్రంలో నటించిన తర్వాత, పవన్ కళ్యాణ్ లాంటి స్టార్ హీరోతో కలిసి పనిచేసినప్పటికీ, స్టార్ రేంజ్ హీరోలతో సినిమాలు రాలేదని మొదట్లో కొంచెం నిరాశ చెందానని తెలిపింది. అయితే, ఆ తర్వాత వచ్చిన పాత్రలు చాలా మంచివని, తంత్ర లాంటి చిత్రాలలో నటించడం తనకు నచ్చిందని తెలిపింది. నటిగా తనకు "క్యారెక్టర్ ఓరియెంటెడ్", "పెర్ఫార్మెన్స్ ఓరియెంటెడ్" రోల్స్ చేయడమే లక్ష్యమని తెలిపింది. మల్లేశం, ప్లేబ్యాక్, వకీల్ సాబ్ లాంటి చిత్రాలలో ఎక్కువగా సాంప్రదాయ, క్యారెక్టర్ ఓరియెంటెడ్ పాత్రలు చేయడంతో, తాను అలానే ఉంటానని చాలామంది భావించారని చెప్పింది. అయితే, శాకుంతలం షూటింగ్ సమయంలో గ్లామరస్ ఫోటోషూట్స్ చేయడం ప్రారంభించానని, ఆ తర్వాత చేసిన పలు సినిమాల్లో కూడా గ్లామరస్ రోల్స్ చేశానని పేర్కొంది.

# మరో ఛాన్స్ కొట్టేసిన శ్రీలీల..

పెళ్లి సందడి సినిమాతో తెలుగు తెరకు కథానాయికగా పరిచయమైంది శ్రీలీల. మొదటి సినిమాతోనే అందరి దృష్టిని ఆకర్షించిన ఈ అమ్మడు..ఆ తర్వాత ధమాకా మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ అందుకుంది. దీంతో ఒక్కసారిగా ఈ బ్యూటీ పేరు ఇండస్ట్రీలో మారుమోగింది. తెలుగులో టాప్ హీరోస్ అందరి సరసన అవకాశాలు దక్కించుకుంటూ.. తక్కువ సమయంలోనే బిజీయెస్ట్ హీరోయిన్ గా మారింది. శ్రీలీల కెరీర్ గ్రాఫ్ ఒక్కసారిగా మారిపోయింది. కానీ ఇప్పుడు ఈ అమ్మడు కాస్త ఒడిదుకుడులతో సాగుతుంది. టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమె నటించిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అవుతున్నాయి. ఈ క్రమంలోనే ఇటీవల పరాశక్తి సినిమాతో తమిళ సినీరంగంలోకి అడుగుపెట్టింది. శివకార్తికేయన్ సరసన నటించిన ఈ మూవీ ఆశించిన స్థాయిలో ఆకట్టుకోలేకపోయింది. ఇక ఇప్పుడు ఈ అమ్మడు కోలీవుడ్ ఇండస్ట్రీలో మరో ఛాన్స్ కొట్టేసినట్లు తెలుస్తోంది. నటుడు ప్రదీప్ రంగనాథన్ తెరకెక్కించబోయే కొత్త సైన్స్ ఫిక్షన్ సినిమాలో ఈ అమ్మడు రెండో హీరోయిన్ గా కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఫస్ట్ హీరోయిన్ గా మీనాక్షి చౌదరి కనిపించనుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్ట్ విషయంపై శ్రీలీలతో చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం కోలీవుడ్ ఇండస్ట్రీలో మోస్ట్ బిజీ హీరో ప్రదీప్. ఇప్పటికే వరుస సినిమాలతో హిట్స్ అందుకున్న ఈ హీరో.. ఇప్పుడు శ్రీలీలతో కలిసి నటించేందుకు రెడీ అయినట్లు తెలుస్తోంది.



# రాజేంద్రప్రసాద్, మురళీ మోహన్ సహా 11 మందికి పద్మశ్రీ

కేంద్ర ప్రభుత్వం 76వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా పద్మవిభూషణ్, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డులను ప్రకటించింది. దేశవ్యాప్తంగా వివిధ రంగాలలో విశిష్ట సేవలు చేసిన వ్యక్తులకీ ఈ అవార్డులు ఇవ్వబడ్డాయి. కేంద్రం ప్రకటించిన 113 పద్మశ్రీ అవార్డుల్లో తెలుగు రాష్ట్రాల నుంచి 11 మంది ఎంపికయ్యారు. తెలంగాణ నుంచి సైన్స్ అండ్ ఇంజినీరింగ్ విభాగంలో చంద్రమౌళి, కుమారస్వామి తంగరాజ్, కృష్ణమూర్తి, మెడిసిన్‌లో వెంకట్ రావు, విజయ్ ఆనంద్, రామారెడ్డి (పశువైద్య పరిశోధనలు), దీపికా రెడ్డి (కళా విభాగం) ఎంపికయ్యారు. AP నుంచి వెంపటి కుటుంబ శాస్త్రి (సాహిత్యం), కళా విభాగంలో బాలకృష్ణ ప్రసాద్, నటులు మురళీ మోహన్, నటులు రాజేంద్రప్రసాద్ ఉన్నారు.




### పద్మవిభూషణ్

ధర్మేంద్ర కళలు, బాలీవుడ్, పోస్ట్‌హ్యూమస్ కె.టి. థామస్ సామాజిక సేవ, కేరళ ఎన్. రాజన్ కళలు, తమిళనాడు పీ. నారాయణన్ సాహిత్యం, కేరళ వి.ఎస్. అచ్యుతానందన్ సామాజిక సేవ, కేరళ, పోస్ట్‌హ్యూమస్.

### పద్మభూషణ్

అల్కా యాజ్ఞిక్ కళలు, మహారాష్ట్ర భగత్ సింగ్ కోశ్యారీ ప్రజా సేవ, ఉత్తరాఖండ్ కల్లిపట్టి రామసామి పళనిస్వామి వైద్యం, తమిళనాడు మమ్ముట్టి కళలు, కేరళ డాక్టర్ నోరి దత్తాత్రేయుడు వైద్యం, అమెరికా పీ.యూష్ పాండే కళలు, మహారాష్ట్ర, పోస్ట్‌హ్యూమస్ ఎస్.కేఎం. మెయిలానందన్ సామాజిక సేవ, తమిళనాడు శతావధాని ఆర్. గణేశ్ కళలు, కర్ణాటక శిబూ సోరెన్ ప్రజా సేవ, ఝార్ఖండ్, పోస్ట్‌హ్యూమస్ ఉదయ్ కొటక్ వాణిజ్యం, మహారాష్ట్ర వీకే మల్హోత్రా ప్రజా సేవ, దిల్లీ, పోస్ట్‌హ్యూమస్ వెల్లప్పల్లి నటేశన్ ప్రజా సేవ, కేరళ విజయ్ అమృత్‌రాజ్ క్రీడలు, అమెరికా.

### పద్మశ్రీ

**సైన్స్ & ఇంజనీరింగ్**
ఏఈ మృత్యుంజయం కేరళ, అశోక్ కుమార్ సింగ్ ఉత్తర్ ప్రదేశ్, చంద్రమౌళి గడ్డమణుగు తెలంగాణ, జుజెర్ వాసి మహారాష్ట్ర, కృష్ణమూర్తి బాలసుబ్రమణియన్ తెలంగాణ, కుమారస్వామి తంగరాజ్ తెలంగాణ, కె.రామస్వామి తమిళనాడు, గోపాల్ జీ త్రివేదీ బిహార్.

**కళలు:**
భరత్ సింగ్ భర్తీ బిహార్, భిక్ల్యా లడక్య దిండా మహారాష్ట్ర, చిరంజి లాల్ యాదవ్ ఉత్తర్ ప్రదేశ్, దీపికా రెడ్డి తెలంగాణ, ధార్మిక్లాల్ పాండ్యా గుజరాత్, గద్దె బాబూ రాజేంద్ర ప్రసాద్ ఆంధ్రప్రదేశ్, గఫ్రుద్దీన్ మేవాటి జోగి రాజస్థాన్, గాయత్రీ బాలసుబ్రమణియన్ & రజనీ బాలసుబ్రమణియన్ తమిళనాడు, మాధవన్ రంగనాథం మహారాష్ట్ర, మాగంటి మురళీ మోహన్ ఆంధ్రప్రదేశ్, కలమండలం విమలా మేనన్ కేరళ, ఖెమ్ రామ్ సుంద్రీయాల్ హరియానా లార్స్ క్రిస్టియన్ కొచ్ జర్మనీ.

**మెడిసిన్:**
అర్మిండ ఫెర్నాండెజ్ మహారాష్ట్ర, గూడూరు వెంకట్ రావు తెలంగాణ, హెచ్.వి. హండే తమిళనాడు, కెవాల్ కృషన్ తక్రాల్ ఉత్తర్ ప్రదేశ్.

**సామాజిక సేవ:**
బుద్రి తాటి చత్తీస్‌గఢ్, బిశ్వ బంధు (పోస్ట్‌హ్యూమస్) జమ్ము & కశ్మీర్, హాలీ వార్ మేఘాలయ, ఇంద్రజిత్ సింగ్ సిద్ధు మహారాష్ట్ర, కొలక్కల్ దేవకీ అమ్మ కేరళ, కబీంద్ర పురకాయస్త్ అస్సాం.

**లిటరేచర్ & ఎడ్యుకేషన్:**
చరణ్ హెంబ్రామ్ ఒడిశా, గంభీర్ సింగ్ యోన్‌జోన్ పశ్చిమ బెంగాల్, మహేంద్ర నాథ్ రాయ్ పశ్చిమ బెంగాల్, కైచంద్ర పంత్ మధ్యప్రదేశ్, లియుడ్మిలా విక్టోరోవ్నా ఖోఖ్లోవా రష్యా, మహేంద్ర కుమార్ మిశ్రా ఒడిశా.

**క్రీడలు:**
బల్‌దేవ్ సింగ్ పంజాబ్, హర్మన్ ప్రీత్ కౌర్ పంజాబ్ కె. పజనివేల్ పుదుచ్చెరి, విజయ్ అమృత్‌రాజ్ అమెరికా.

**వివిధ ఇతర విభాగాలు:**
అరవింద్ వైద్య ఆర్ట్, గుజరాత్ బుద్ధ రష్మి మణి ఆర్కియాలజీ, ఉత్తర్ ప్రదేశ్ గరిమెళ్ల బాలకృష్ణ ప్రసాద్ (పోస్ట్‌హ్యూమస్) ఆంధ్రప్రదేశ్ గూడూరు వెంకట్ రావు మెడిసిన్, తెలంగాణ.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003.
Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**